


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 12-10-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 29 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ప్రజాస్వామ్యానికి నిజమైన అర్థం..

# అభివృద్ధిలో భాగస్వామ్యమే

- ప్రభుత్వంతో నిరంతర చర్చలు
- భారత ప్రధాని మోదీ



దిల్లీ: ప్రజాస్వామ్య బలం ఓట్లకు మాత్రమే పరిమితం కాదని.. నిజమైన ప్రజాస్వామ్యం అంటే ప్రజలు భాగస్వాములు కావడమేనని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దిల్లీలో జరిగిన నానాజీ దేశ్‌ముఖ్ శత జయంతి ఉత్సవాల్లో ఆయన ప్రసంగించారు. దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో సుపరిపాలన లేదన్నారు. ఎన్ని ఓట్లు వచ్చాయనేది ఒకటే ప్రజాస్వామ్యానికి బలం కాదు. ఓట్లు ముఖ్యమే కానీ.. ప్రజాస్వామ్యానికి నిజమైన అర్థం మాత్రం అభివృద్ధిలో ప్రజలను భాగస్వాముల్ని చేయడమే. ఇందుకోసం ప్రభుత్వంతో నిరంతర చర్చలు అవసరం అని మోదీ అన్నారు. సరైన సమయంలో చొరవ తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలు చేపడితేనే వాటి ఫలాలు లబ్ధి దారులకు చేరతాయన్నారు. పట్టణాలు, నగరాల్లో ఉండే సదుపాయాలను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కల్పించాలన్నారు. నానాజీ దేశ్‌ముఖ్ సేవలను ప్రధాని కొనియాడారు.

## నగరంలో రక్తచరిత్ర



**ఏసీపీ రవిబాబు స్క్రీన్‌ప్లే**

**భూపతిరాజు డైరెక్షన్**

**హత్యానేరంలో ముద్దాయిలు ఎవరు?**

**గేదెల రాజు హత్యకు క్షత్రియభేరి అడ్డా**

**పోలీసుల అదుపులో పలువురు కీలక నిందితులు**

*విశాఖ మహానగరం ప్రకృతి అందాలకు నిలయం. ప్రశాంత సుందర విశాఖలో గడిచిన కొన్ని నెలలుగా జరుగుతున్న నేరాలు, హత్యలతో ప్రశాంతంగా ఉండే విశాఖ నగరం రక్తపు మరకలతో తడిసి ముద్దవుతోంది. అనునిత్యం ఏదో ఓ ప్రాంతంలో దొంగతనాలు.. దోపిడీలు.. భూదందాలతో పాటు రక్త చరిత్రను కూడా సృష్టిస్తున్నారు నరహంతకులు. నగరంలోని పలు ప్రాంతాలలో యువకులు బృందాలుగా ఏర్పడి ఈ హత్యాకాండలు గావిస్తున్నారనే అనుమానానికీ తావులేకపోలేదు. అంగబలం.. అర్థబలం.. రాజకీయ పలుకుబడి ఉన్న ఛోటా మోటా నాయకులే హత్యాకాండలకు పెట్టుబడి. ప్రశాంతంగా జీవనం గడుపుదామనుకున్న ప్రజలు ఈ నరరూప రాక్షసులను చూచి వారి ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ జీవనం గడపాల్సి వస్తోంది. ప్రజలకు ఏదైనా ఆపద వస్తే ఆపన్న హస్తాన్ని అందించాల్సిన ఖాకీ చొక్కాలే పైనేరాలలో ప్రథములుగా ముద్రవేసుకోవడంతో ఖాకీల ప్రతిష్ట మంటగలుస్తోందనడంలో సందేహం లేదు.*

విశాఖ క్రైం/ గాజువాక : ఇటీవల నగరాన్ని షేక్ చేస్తున్న సంచలనాత్మక హత్యోదంతం కిరాయి కిల్లర్.. రౌడీ షీటర్‌గా పేరుగాంచిన గేదెల రాజు హత్య పెను సంచలనాలకు తావుతీస్తోంది. చిన్న, చితక సంఘటనలతో

తరువాయి 2లో

## పాదయాత్రపై భవిష్యత్ కార్యాచరణ

- 3 వేల కి.మీ., 120 నియోజకవర్గాలు
- నేతల, అభిమానుల సూచనలు, సలహాలు
- జగన్ అధ్యక్షతన ముగిసిన కీలక సమావేశం

హైదరాబాద్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కీలక సమావేశం ముగిసింది. పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఉదయం జరిగిన ఈ భేటీలో నవంబర్ 2వ తేదీ నుంచి తలపెట్టిన పాదయాత్ర ఏర్పాట్లు, భవిష్యత్ కార్యాచరణపై చర్చ జరిగింది. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, అధికార ప్రతినిధులు, అనుబంధ విభాగాల రాష్ట్ర అధ్యక్షులు, అన్ని జిల్లాల పరిశీలకులు, జిల్లా అధ్యక్షులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, లోక్‌సభ, శాసనసభ నియోజకవర్గాల పార్టీ సమన్వయకర్తలు ఈ భేటీకి హాజరయ్యారు. ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను పార్టీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి మీడియాకు వెల్లడించారు.

*నవంబర్ 2 నుంచి పాదయాత్ర*


వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నవంబర్ 2వ తేదీ నుంచి పాదయాత్ర ప్రారంభించనున్నట్లు ఎంపీ మేకపాటి తెలిపారు.

## ముందస్తు సమాచారమిస్తే సర్దుకుపోతారు

**అలాంటి సందర్భాల్లో పారదర్శకత పనికిరాదు**

**కేంద్రమంత్రి అరుణ్ జైట్లీ**

వాషింగ్టన్: నోట్ల రద్దుపై అత్యంత గోప్యతను పాటించడాన్ని ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ సమర్థించారు. ఈ అంశంలో పారదర్శకత లేకుండా, ముందస్తు సమాచారమిస్తే నోట్ల రద్దు అక్రమాలకు నిలయమయ్యేదని చెప్పారు. ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్‌ల వార్షిక సదస్సుల్లో పాల్గొనేందుకు అమెరికాలో పర్యటిస్తున్న జైట్లీ నోట్ల రద్దు, జీఎస్‌టీ వంటి నిర్ణయాలు భారత ఆర్థిక వ్యవస్థను పటిష్ట



స్థితిలో నిలిపేలా సాగుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న వ్యవస్థాగత మార్పులతో రానున్న రోజుల్లో దేశ ఆర్థిక వ్యవస్థ పూర్తి ప్రక్షాళన కావడంతో పాటు సుధృఢ ఆర్థిక

తరువాయి 2లో

**కొరియాపై అమెరికా**

## యుద్ధవిమానాలు

**ఉత్తరకొరియాకు దీటుగా అమెరికా బదులు**



సియోల్: అగ్రరాజ్యం అమెరికా, ఉత్తరకొరియా మధ్య గత కొంతకాలంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. అణుదాడి చేస్తామంటూ వరుస హెచ్చరికలకు దిగుతున్న ఉత్తరకొరియాకు దీటుగా బదులిచ్చేందుకు అమెరికా కూడా సమాయత్తమవుతోంది. ఇందులో భాగంగానే ఉత్తరకొరియా నుంచి వచ్చే ముప్పుపై ఎలా స్పందించాలనే

తరువాయి 2లో

## 2018 మార్చిలోగా అన్ని జిల్లాలు ఓడిఎఫ్‌గా మారాలి

**1100 పరిష్కార వేదికకు వచ్చే వినతులు తక్షణమే పరిష్కారం చేయాలి**

**కలక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి స్పష్టీకరణ**

విశాఖపట్నం: స్వచ్ఛాంధ్ర సాధనలో భాగంగా 2018 మార్చి నెలాఖరులోగా జిల్లాలన్నీ బహిరంగ మల విసర్జన రహిత గ్రామాలుగా మార్చాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలక్టర్లకు ఆదేశించారు. ఇప్పట్నుంచే లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని, ఆ దిశగా అడుగులు వేయాలని సాధించేలా ప్రతి వారం సమీక్షించుకోవాలని సూచించారు. బుధవారం జిల్లా కలక్టర్లతో పలు అంశాలపై ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాల్లో, పాఠశాలల్లో నీటి, విద్యుత్ సరఫరాలతో పాటు టాయిలెట్లు కూడా తప్పనిసరిగా వుండేలా చూడాలన్నారు. ఇప్పటికనే ఓడిఎఫ్‌గా మారిన గ్రామాలనుండి ఒసీనియన్ లీడర్లను తీసుకువచ్చి గ్రామాలలో ఓడిఎఫ్‌పై మోటివేట్ చేయించాలన్నారు. ఘన వ్యర్థాల నిర్వహణ చేస్తున్నట్లే ద్రవ వ్యర్థాల నిర్వహణపై కూడా అధ్యయనం జరగాలని, అందుకోసం పక్క రాష్ట్రాల్లో చేపడతున్న ప్రాజెక్టులను పరిశీలించాలని అన్నారు. విద్యార్థులను కూడా సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనే విద్యార్థులకు 5 శాతం మార్కులు కేటాయిస్తామని

తరువాయి 2లో

## మైనర్ భార్యతో శృంగారం అత్యాచారమే

**సుప్రీం సంచలన తీర్పు**



దిల్లీ: మైనర్ భార్యతో శృంగారం అంటే అది అత్యాచారం లాంటిదేనని సుప్రీంకోర్టు బుధవారం సంచలన ప్రకటన చేసింది. ఇలాంటి కేసుల్లో 15 నుంచి 18ఏళ్ల లోపు వివాహిత బాలికలను మినహాయించడం రాజ్యాంగబద్ధం కాదని స్పష్టం

తరువాయి 2లో




**టేకిట్ ఈజీ**



ఆర్జీవి పై మాటల దాడి చేస్తే...
దాన్ని తన సినిమా
పబ్లిసిటీకి వాడుకుంటాడు సార్ !!

## రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ జరగాలి

**పలు రేషన్ షాపులపై**

**ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి ప్రత్తిపాటి**

విశాఖపట్నం: రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డిపోల ద్వారా రూ. 700 కోట్ల విలువ గల సరకులను ప్రజలకు అందించడం జరుగుతోందని, కాని రేషన్ షాపులలో సక్రమంగా సరకులు పంపిణీ చేయకపోవడం తీవ్రంగా పరిగణించి కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రైస్ మోనటరింగ్, కన్జ్యూమర్ అఫైర్స్ మరియుపౌర సరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రం వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం మంత్రి పౌర సరఫరాల డైరెక్టర్ రవిబాబు, లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కమిషనర్ పి. సుధాకర్, సహాయ

తరువాయి 2లో



మొదటి పేజీ తరువాయి

# నగరంలో రక్త చరిత్ర




**హత్య జరిగిన రాత్రి ఏమైంది?**
**ఒక సీఐ, ఎస్ఐతో పాటు మృతుని స్నేహితుల మందు పార్టీ**
**భారీ మొత్తంలో చెక్కులు మృతుడు రాజుకు ఎక్కడివి?**


రౌడీషీటర్‌గా అవతారమెత్తి, ఓ ఖాకీ సహాయంతో బెదరింపులు, దందాలు, భూ కబ్జాలు, హత్యనేరాలతో పేరుమోసిన నేరగాడిగా మారి చివరకు ఆదే వృత్తికి సంబంధిచిన వ్యక్తులతో అతి కిరాతకంగా హత్యకు గురైన పారిశ్రామికప్రాంత వాసి కొప్పెర్ల సత్యన్నారాయణరాజు ఎలియాస్ గేదెల రాజు హత్య మిస్టరీ విడిందా అంటే అవునని తెలుస్తుంది. దీనికి సంబందించిన కీలక నిందుతులను ఇప్పటికే పోలీసులు అదుపులో తీసుకొని, తమదైనశైలిలో విచారణ కొనసాగించడంతో హత్యా మిస్టరీ దాదాపు పూర్తి కావచ్చిందని తెలుస్తుంది. నగరంలో పెనుసంచలనంగా మారిని ఈ సంఘటనను నగర సిపి యోగానంద్ అత్యంత ప్రతిష్టాత్మాకంగా తీసుకొని కొత్తమంది ప్రత్యేక అధికారులతో విచారణ జరుపుతుందడమే దీనికి కారణమని పోలీసు వర్గాలు తెలుపు తున్నాయి. ఇందుకు సంబందించిన వివరాలను మరి కొంత సమయంలో వెలువడే అవకాశం ఉందని సమాచారం. ఈ నెల 6వ తారీఖున అనూహ్యంగా హత్యకు గురై, దేవీపురం వద్ద బయటపడిన గేదెల రాజు హత్యా ఉదంతం నగరంలోని ప్రకంపనలను సృష్టించిన విషయం తెలిసిందే. అయితే ఈ హత్య పలు సంఘటనలకు కీలకంగా మారింది. ఒక వైపు గాజువాకలో గతంలో విధులు నిర్వహించిన ఏసీపీ దాసరి రవిబాబు తన ప్రియరాలు వలన పడిన ఇబ్బందులను తొలగించుకోవడానికి రౌడీ షీటర్ గేదెల రాజును ఉపయోగించుకొని అనంతరం కొంతనగదు ముట్టజెప్పినా, పదేపదే గేదెల రాజు ఏసీపీ రవిబాబుని వేదించడంతోపాటు నగదును డిమాండ్ చేయడంతో విసిగెత్తిన ఆ అధికారి చివరకు గేదెల రాజునే వదిలించుకోవడానికి కొంతమందితో స్కెచ్ వేసినట్లు అనుమానాలు బలంగా వినపడుతుంటే, మరోపక్క హతుడు సమాజిక వర్గానికే చెందిన విశాఖ కేంద్రంగా వెలువడుతున్న క్షత్రియ భేరి దిన పత్రిక ఎడిటర్ భూపతిరాజు శ్రీనివాస్ పాత్ర కీలకంగా వినిసిస్తుంది. అందుకు మంగళవారం గాజువాక లోని ఆయన పత్రికా కార్యాలయంలో హత్య జరిగినట్లు సమాచారం మేరకు డాగ్ స్కాడ్, క్లూస్‌టీంల సహయంతో పలు కీలక సమాచారాన్ని రాబట్టింది. ఆ కార్యాలయంలో గోడకు కొత్తగా సున్నం వేయడం, రక్తపు మరకలు, బ్లీచింగ్ తో కడిగిన సంఘటనలు పరిశీలించిన పోలీసులు హత్యజరిగిన చోటు ఇదేనని నిర్ధారణకు వచ్చినట్లు తెస్తుంది. హతుడు గేదెల రాజు హత్యకు మందు ఆదే కార్యాలయంలో కొన్ని లావాదేవీల విషయంలో ఎడిటర్ భూపతిరాజుతో గొడవ పడడం, హత్య జరిగిన స్థలంలోని కార్పెట్ ముక్క, దేవీపురం వద్ద దొరికిన మృత దేహం వద్ద దొరికి కార్పెట్ ముక్క ఒక్కటి కావడం, ప్లాస్టిక్ కవర్ తదితర సాక్షాలు లభ్యం కావడం, ఆ పత్రిక ఎడిటర్ ఆచూకీ దొరకపోవడం ఇవన్నీ పక్కాగ కనిపించడంతో ఈ హత్య ఇక్కడే జరిగిందని పోలీసులు నిర్ధారణకు వచ్చినట్లు తెలుస్తుంది. అంతే కాకుండా గాజువాక, శ్రీనగర్, దువ్వాడ, కూర్మన్నపాలెం తదితర ప్రాంతాలలో జరిగిన భూ వ్యవహారాలు, లవాదేవీలలో దందాలు కొనసాగించిన గేదెల రాజును వదిలించికోవడానికి వైకాపా కు చెందిన మరో రియల్టర్ దామా సుబ్బారావు? పాత్ర ప్రముఖంగా వినిపిస్తుంది. అంతే కాకుండా ఇప్పటికే ఈ రియల్టర్ పోలీసులు అదుపులోనికి తీసుకొని విచారణ చేస్తున్నారని, ఇందుకు సంబందించిన కీలక విషయాలు బయట పడినట్లు తెలుస్తుంది. కేవలం నగదు లావాదేవీల వ్యవహారమేనా? లేక మరేదైనా కారణమా? అన్న కోణంలో

పోలీసుల విచారణ కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైన ఈ హత్యా సంఘటనకు సంబందించిన, హత్యకు దారితీసిన సంఘటనలు త్వరలోనే వెళ్ళడయ్యే అవకాశం ఉంది.

హత్యా మిస్టిరీ దాదాపు వీడినట్లేనని సమాచారం. ఏదిఏమైన కత్తితో సాము చేసిన వాడు కత్తికే బలైపోతాడు అన్నట్లు, షాట్‌కట్‌లో డబ్బు సంపాదించాలనే కోరికతో నేర వృత్తిని ఎంచుకొని నేర సామ్రాజ్యాన్ని ఏర్పర్చుకున్న గేదెల రాజు మృతి పట్ల పారిశ్రామిక ప్రాంత వాసులు పెద్దగా సానుభూతి కనబర్చకపోవడం వెనుక ఎంతో మంది గేదెల రాజు బాధితులున్నట్లు తేట తెల్లమవుతుంది.

రౌడీ షీటర్ గేదెల రాజు హత్య కేసులో అనూహ్యంగా కొన్ని వాస్తవాలు బైటపడుతున్నాయి. రియల్ దందాలు, సెటిల్‌మెంట్లతో నేరసామ్రాజ్యాన్ని విస్తరించుకున్న గేదెల రాజు హత్య జరిగిన ముందు రోజు, అ రాత్రి ఎవరెవరితో మాట్లాడారు? ఏఏ ప్రాంతాలకు వెల్లారు? ఎవరెవరిని కలిసారు? అనే కోణంలో





పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. అయితే.. హత్య జరిగిన ముందురోజు గేదెల రాజు మురళీనగర్ ప్రాంతానికి చెందిన బిఎన్ రాజు అనే రియల్టర్‌తో కలిసి ఉభయ గోదావరి జిల్లాలకు వెళ్లి తణుకు ప్రాంతంలో కొన్ని భూలావాదేవీలలో భారీ మొత్తంలో చెక్కుల రూపంలో మృతుడు గేదెల రాజుకు అందినట్లు, మరుసటి రోజు ఈ చెక్కులను క్యాష్‌గా మార్చేక్రమంలో తన సన్నిహితులకు ఫోన్‌లో మాట్లాడినట్టు విశ్వసనీయ సమాచారం. అయితే ఆ రోజంతా బయట పనులు చూసుకుని సాయంత్రం ఓ విందు పార్టీకి వెళతామని ఇంట్లో చెప్పిన గేదెల రాజుకు క్షత్రియ భేరి ఎడిటర్ భూపతిరాజు శ్రీనివాసరాజు నుంచి ఫోన్ రావడంతో మృతుడు కల్యాణ మంపలం నుంచి భూపతిరాజును కలవడానికి వెళ్లిన తరువాత రాత్రి ఒంటిగంట సమయం వరకు ఫోన్ సిగ్నల్‌కు అందుబాటులో ఉందని తరువాత ఫోన్ స్విచ్ ఆఫ్ జరగడంపో పలు భూపతి రాజుపై అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. హత్య జరిగిన రాత్రి మృతుడు గేదెల రాజుకు అత్యంత సన్నిహితులైన గాజువాక ప్రాంతానికి చెందిన పెట్రోల్ బంక్ మేనేజర్ రవి, ఉమా పార్లర్ రోహిత్, వర్మ, రఘు, పైడినాయుడు, దాసరి అప్పలరాజులతో పాటు అనూహ్యంగా అనకాపల్లి రూరల్ సీఐ రామచంద్రరావు, ఎస్ఐ తదితరులంతా కలిసి ఓ హోటల్‌లో మందు పార్టీలో కూర్చుని ఉండగా, మృతుని బంధువులకు కనిపించడం పలు అనుమానాలకు తావిస్తోంది.

అయితే, ఈ మందు పార్టీలో అనకాపల్లి రూరల్ సీఐ రామచంద్రరావు, ఎస్ఐలు ఇదివరకు గాజువాక ఏసీపీగా పని చేసిన దాసరి రావిబాబు హయాంలో వీరు పరవాడలో విధులు నిర్వహించే వారు. సిఐ రామచంద్రరావు , ఏసీపీ రవిబాబు చేసిన అన్ని ఆర్థిక లావాదేవీలలోనూ ప్రథమ పాత్ర పోషించేవాడన్న విషయం కూడా పోలీసుల దృష్టికి తెలిసిందే. ఇదిలా ఉండగా క్షత్రియభేరి అధినేత భూపతిరాజు శ్రీనివాస అజ్ఞాతంలోఉండగా ఆర్టీసీ విజిలెన్స్ అధికారిగా పని చేస్తున్న ఏసీపీ రవిబాబు అందుబాటులో లేరు. ఏది ఏమైనా, అతి తక్కువ సమయంలోనే వీరిరువురినీ అదుపులోనికి తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం.

## మైనర్ భార్యతో శృంగారం అత్యాచారమే

చేసింది. ఐపీసీ చట్టాల ప్రకారం.. ఓ వ్యక్తి 18ఏళ్ల కంటే తక్కువ వయసున్న బాలికతో లైంగిక చర్యలో పాల్గొనడం నేరం. ఇందులో బాలిక ఇష్టం ఉన్నా లేకపోయినా దీన్ని నేరంగానే పరిగణిస్తారు. అయితే సదరు బాలిక అతడి భార్య అయి ఉండి.. ఆమె వయసు 15ఏళ్లు మించితే ఈ చట్టం నుంచి మినహాయింపు కల్పించారు.

అయితే ఈ మినహాయింపును వ్యతిరేకిస్తూ ఓ ఎన్జీవో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. వివాహితులైన మైనర్లతో లైంగిక చర్య ఎంతమాత్రం సరైనదని కాదని పిటిషన్‌లో పేర్కొంది. బాల్యవివాహమే చట్టవ్యతిరేకం అయినప్పుడు 15ఏళ్ల నుంచి 18ఏళ్ల బాలికలపై కాపురం పేరుతో లైంగికచర్యకు పాల్పడటం చట్టమెలా అవుతుందని ప్రశ్నించింది.

దీనిపై విచారించిన న్యాయస్థానం.. నేడు పై తీర్పు వెల్లడించింది. 15 ఏళ్ల నుంచి 18ఏళ్ల మధ్య వివాహిత బాలికలపై లైంగికచర్యను చట్టప్రకారం నేరం నుంచి మినహాయించడం రాజ్యాంగ విరుద్ధమని న్యాయస్థానం స్పష్టం చేసింది. మైనర్లతో శృంగారం అంటే అది అత్యాచారం లాంటిదేనని.. దాన్ని నేరంగానే పరిగణించాలని తెలిపింది.

## పాదయాత్రపై భవిష్యత్ కార్యాచరణ

ఆరు నెలల పాటు 3వేల కిలోమీటర్ల మీదగా 120 నియోజకవర్గాల్లో పాదయాత్ర కొనసాగుతుందన్నారు. అలాగే మిగతా 55 నియోజకవర్గాల్లో బస్సు యాత్ర చేపడతారని ఆయన పేర్కొన్నారు. పాదయాత్రపై పార్టీ నేతలతో వైఎస్ జగన్ చర్చించారన్నారు. ఈ సమావేశంలో పార్టీ నేతల సూచనలు, సలహాలను ఆయన అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు.

## ముందస్తు సమాచారమిస్తే సర్దుకుపోతారు

వ్యవస్థగా ఎదిగేందుకు బాటలు పడతాయని చెప్పారు. నోట్ల రద్దుపై ముందస్తు సమాచారం ఇస్తే ప్రజలు తమ చేతుల్లో ఉన్న డబ్బుతో బంగారం, డైమండ్, భూములు కొనడంతో పాటు పలు నగదు లావాదేవీలకు పాల్పడేవారని ప్రతిష్టాత్మక కొలంబియా యూనివర్సిటీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జైట్లీ చెప్పుకొచ్చారు. పారదర్శకత వినడానికి ఇది మంచి పదం.. కానీ ఈ విషయంలో పారదర్శకత పాటించినట్టయితే అది తీవ్ర తప్పిదాలకు దారితీసేది అని వ్యాఖ్యానించారు.నోట్ల రద్దు అనంతరం ప్రజల్లో చిన్నపాటి అలజడి కూడా చోటుచేసుకోలేదని, ఇదే ఈ నిర్ణయం విజయవంతమైందనడానికి సంకేతమని జైట్లీ తెలిపారు. నోట్ల రద్దుతో ప్రజలకు తీవ్ర అసౌకర్యం ఏర్పడినా దేశ ప్రయోజనాల కోసం దీన్ని స్వాగతించారని చెప్పారు. నోట్ల రద్దు ఫలితంగా డిజిటల్ లావాదేవీలు రెట్టింపయ్యాయని, పెద్దసంఖ్యలో ప్రజలు పన్ను పరిధిలోకి వచ్చారన్నారు.

## 2018 మార్చిలోగా అన్ని జిల్లాలు ఓడిఎఫ్‌గా మారాలి

ముఖ్యమంత్రి వెల్లడించారు. ప్రజావాణి, మీకోసం 1100 పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కారం చేయాలని, ఆన్‌లైన్ ద్వారా పెండింగ్ ఎన్ని వినతులు ఎవరెవరి వద్ద పెండింగ్ వున్నాయో తెలుస్తుందని, సకాలంలో స్పందించని వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రభుత్వ శాఖలన్నీ ఇ-ప్రగతి కిందకు రావాలని ఆదేశించారు. ప్రజా సమస్యలు చాలా వరకూ తగ్గిపోయాయని, మార్చి మాసాంతానికల్లా 80 శాతం సంతృప్తిని సాధించేలా పని చేయాలని అన్నారు.


జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాను ఓడిఎఫ్‌గా మార్చాడానికి చేపడుతున్న కార్యాచరణ ప్రణాళికను ముఖ్యమంత్రికి వివరించారు. ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న వేతనదారుల్లో టాయిలెట్లు లేని వారిని గుర్తించి వారికి 4 దశలుగా టాయిలెట్లను నిర్మించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. ప్రతీ దశలో 90 కోట్లను ఖర్చు చేయడానికి ప్రణాళికలు రచించామన్నారు. రానున్న 5 నెలలో దీనిపై సీరియస్‌గా పని చేస్తామని అన్నారు. మండలస్థాయి, గ్రామ స్థాయి సిబ్బందికి ప్రతీ ఒక్కరికీ టార్గెట్లను నిర్ణయించి మోటివేట్ చేస్తున్నామని, అవసరమైన మెటీరియల్, మేషన్‌ను కూడా సమకూర్చుతామన్నారు. విద్యార్థులను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయడానికి గ్రామ స్థాయి కమిటీలను వేశామని తెలిపారు. ఎన్టీఆర్ గృహాలను మంజూరు చేసినప్పుడే టాయిలెట్లను కూడా మంజూరు చేశామని, కట్టని వారిని కేసుల వారీగా సమీక్షించి, వారికి మోటివేట్ చేస్తున్నామని అన్నారు. టాయిలెట్లు కట్టకుండా నిధులు డ్రా చేసిన వారిపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. విశాఖపట్నం జిల్లాకు గ్రామీణ నీటి సరఫరా ఎస్ఇ పోస్టు ఖాళీగా ఉందని, తక్షణమే నియమించాలని ఆ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ కెఎస్ జవహర్ రెడ్డిని కలెక్టర్ కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర పౌర సరఫరాల మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, డైరెక్టర్ రవిబాబు, సంయుక్త కలెక్టర్ సృజన, సహాయ కలెక్టర్ మిషా సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు హాజరైనారు.

## రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ జరగాలి

పౌర సరఫరాల అధికారులతో కలసి ఉదయం పలు రేషన్ దుకాణాలపై ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. ముందుగా రాంనగర్‌లోని 171 రేషన్ షాపును ఉదయం 10 గంటలకు పరిశీలించారు. సదరు రేషన్ షాపు డీలర్ పి. ఆనందరావు అపుడే షాపును తెరవడం జరిగింది. లోపలి సరుకులను, రికార్డులను మంత్రి పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. షాపులో 85 శాతం విలువగల సరుకు విడిపించినట్లు మంత్రి పరిశీలనలో తేలింది. స్టాక్‌లో తేడాలను మంత్రి ప్రశ్నించారు. 394 కార్డులలో 269 కార్డులకు అనగా 69 శాతం పంపిణీ జరగడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయానికి రేషన్ షాపులను తెరవకపోవడం వల్లనే సరుకులను విడిపించుకోలేక పోతున్నారన్నారు. తదుపరి ప్రక్కనే ఉన్న 179 నెం. గల రేషన్ షాపునకు మంత్రి వెళ్లగా అది కూడా తీసియుండలేదు. డీలర్ జె. అప్పలనర్సమ్మ షాపును 10.45 ని.లకు తెరిచారు. అక్కడి రికార్డులు, సరకు పరిశీలంచిన మంత్రి ప్రజలకు పంపిణీ ఇక్కడనుండి జరుగుతున్నట్లు లేదని సందేహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి డిఎస్ఓ., ఎఎస్ఓలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు, సిబ్బంది క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తుంటే ఇటువంటి పొరపాట్లు ఎందుకు జరుగుతాయన్నారు. 10 గంటల వరకు రేషన్ షాపులను తెరవకపోతే డీలర్లు ఎందుకు అని ప్రశ్నించారు. ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 4 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు తప్పక తెరిచి ఉంచాలన్నారు. పనులకు పోయే వారు ఉదయాన్నే సరకులు తీసుకుంటారని, సమయాన్ని ఎందుకు పాటించడం లేదన్నారు. అధికారులకు డిపోల నంబర్లు, వాటి ప్రాంతాలు తెలియకపోతే ఎలా అని ప్రశ్నించారు. ఎఎస్ఓలపై చర్యలు తీసుకోవాలన్నారు. తదుపరి రాంనగర్‌లోని 173 నెం. రేషన్ షాపు పరిశీలనకు వెళ్లిన మంత్రి అది కూడా మూసి ఉండడంతో డీలర్‌తో ఫోన్‌లో మాట్లాడించారు. డీలరు కె. త్రినాధరావు తాను దూరంలో ఉన్నానని, వస్తున్నానని తెలిపాడు. ఆగ్రహించిన మంత్రి అధికారులతో తలుపులు తెరిపించి స్టాకు పరిశీలించారు. ఇటువంటి డీలర్లపై చర్యలు తీసుకోవాలన్నారు. తదుపరి మంత్రి రైల్వే స్టేషన్‌లో ఫుడ్ స్టాల్‌ను పరిశీలించి పదార్థాలు, వాటి ధరలు, క్యాట్‌లాగ్ పరిశీలించారు. కంటైనర్లు బాక్టీరియా కలిగి ఉన్నట్లు గుర్తించబడినట్లు గమనించారు. రేట్లు కూడా అధికంగా ఉన్నట్లు గమనించారు. మొదటి సారి కేసు బుక్ చేసి రెండవ సారి రద్దు పరచాలని లీగల్ మెట్రాలజీ అధికారిని ఆదేశించారు. తదుపరి మంత్రి సీఎంఆర్ సెంట్రల్‌లో ఫుడ్ కోర్టును పరిశీలించారు. మూడు రెట్లు వరకు రేట్లు అధికంగా ఉండడాన్ని గమనించి ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనివలన పేద ప్రజల జేబులు లూటీ అవుతున్నాయన్నారు. ప్రజలు కూడా మెలుకువగా ఉండి రేట్లు, నాణ్యత మొదలగు విషయాలలో తేడాలు గమనించినపుడు నిలదీయాలన్నారు. డిశంబర్ వరకు ఫైన్లు వేయాలన్నారు. కన్స్యూమర్స్ వారి వారి హక్కులను కాపాడుకోవాలన్నారు. బాటిళ్లపై రేట్లు ఉండకపోవడం, బరువు, ఎంఆర్పి లేకపోవడం తదితర విషయాలపై నిలదీయాలన్నారు. ఈ తనిఖీల్లో మంత్రి వెంట సివిల్ సప్లైస్ డైరెక్టర్ రవిబాబు, డిఎస్ఓ (రూరల్), అసిస్టెంట్ కమిషనర్ (లీగల్ మెట్రాలజీ) పి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నాజీవితంలో మరపురాని చిత్రం భక్త ప్రహ్లాద

**శ్రీమతి రోజారమని**



సింహాచలం : సింహాద్రిపై కొలువై ఉన్న వరహలక్ష్మీనృసింహ స్వామివారిని రాష్ట్ర ఇంటలీజెన్స్ బ్యూరో ఐజి చంద్రశేఖర్ ఐపీఎస్, ప్రముఖ సినీనటి శ్రీమతి రోజారమణి దంపతులు తదితరులు దర్శించుకున్నారు. తొలుత ఐపీఎస్ అధికారికి ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఎంవికె ఆచార్యులు పూలమాలవేసి ఘన్నస్వాగతం పలికారు. అర్చకస్వాములు పూర్ణకుంభంతో ఆహ్వానించారు. ముందుగా ఆయన కప్పస్థంభం ఆలింగనం చేసుకున్నారు. తరువాత వేదనదాల నడుమ బేడా చుట్టూ ప్రదక్షణ చేసి స్వామివారికి తమగోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు. తరువాత సహాయ కార్యనిర్వహణాధికారి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్ధప్రసాదాలు అందజేశారు. దర్శన అనంతరం నటి రోజారమణి మాట్లాడుతూ ప్రముఖ నిర్మాణ సంస్థ ఎవిఎం ప్రొడక్షన్స్ ఈస్ట్‌మన్ కలర్‌లో 1967లో భక్తప్రహల్లాద చిత్రాన్ని నిర్మించింది. 1967 జనవరి 12న చిత్రం విడుదలైందని గుర్తు చేశారు. ప్రహ్లాదునిగా మాకు ఐదేళ్ల వయసులో తొలిసారి చిత్ర రంగానికి పరిచయమ చేసింది మానాన్నగారు సత్యం అని అన్నారు . మాకు డైలాగులు నేర్పించే బాధ్యత రంగూన్ రామారావు (2వ ప్రహ్లాద చండామార్కులలో ఒకరు) తీసుకున్నారు. ఆ సినిమాను అక్కినేని నాగేశ్వరరావు గారు రెండుసార్లు చూసి నన్ను మెచ్చుకున్నారని గుర్తు చేశారు. ఈ చిత్రంకు రాష్ట్రపభుత్వం నంది అవార్డును ఇచ్చారన్నారు . సంకల్పం ఉన్నా దానిని ఆచరించడం ఎంతో గొప్ప విషయమని సినీనటి రోజారమణి అన్నారు. అప్పట్లో భక్తపహ్లాద చిత్రంలో నేను బాలనటిగా భక్తపహల్లాదగా నటించటం నా పూర్వజన్మ సుకృతం అన్నారు. ఆ సినిమా షటింగ్ లో ఎస్వీరంగారావుతో నటించటం అంటే మాకు చాలా భయం వేసిందని అన్నారు. కానీ ఆయన నన్ను తన సొంతబిడ్డలా చూసుకుని ఎలా నటించాలో నేర్పించి షటింగ్ చేసేవారని అన్నారు. అదేవిధంగా నేడు సింహగిరిపై ఉన్న వరాహలక్ష్మీనృసింహ స్వామివారిని దర్శించటం మాకు ఆనందంగా ఉందన్నారు.

## బాణాసంచా విక్రయాలకు అనుమతి తప్పని సరి



ఆలమూరు : బాణాసంచా తయారీ, విక్రయాలకు ముందస్తు అనుమతులు పొందాలని తహశీల్దార్ కె.పద్మావతి, ఎస్.ఐ. పి.దొరరాజులు అన్నారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో బుధవారం మండల విఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లైసెన్సు కలిగిన బాణాసంచా తయారీదారులు ప్రమాదాలు జరుగకుండా ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని అన్నారు. గ్రామాలలో అనుమతులు లేకుండా బాణాసంచా విక్రయించే వారిని, నిల్వచేసే వారిని గుర్తించి వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని విఆర్వోలకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ పి.వి.ఎస్.ఆర్. కృష్ణమూర్తి, ఆర్.ఐ. సయ్యద్ హుస్సేన్, మండల పరిధి విఆర్వోలు పాల్గొన్నారు.

## నాల్గోరోజు సింహ వాహనంపై ఊరేగిన శ్రీవారు

రావులపాలెం : ఆత్రేయపురం మండలం, వాడపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో జరుగుచున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాల్గోరోజు సింహ వాహనంపై స్వామి వారు యోగ నరసింహ అలంకారంలో పురవీధుల్లో దర్శనమిచ్చారు. ఉదయం సంకల్పం, విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, సప్తకలశారాధన, అభిషేకం, హోమములు, నిత్య మంత్ర పుష్పం, సాయంత్రం స్వస్తివచనం, విశేషార్చన, బలిహరణ అనంతరం సింహ వాహన సేవలో పురవీధులలో స్వామి వారు ఊరేగారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీస్వామి వార్కి అష్టోత్తర కళశాభిషేకస్త్రం, లక్ష తులసి పూజ, ప్రధాన హోమమలు నిర్వహించారు. ఈ



కార్యక్రమాలన్ని వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం శ్రీమాన్ ఖండవల్లి రాజేశ్వర వర ప్రసాదాచార్యులు ఆధ్వర్యంలో వేద పండితులు అర్చక బృందం రంగరంగ వైభవంగా నిర్వహించారు.

# యంఎస్ఒల సమస్యలపై చర్చించిన

## జిల్లా కలెక్టరు ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం: యంఎస్ఒలు, లోకల్ కేబుల్ ఆపరేటర్ల మధ్య నెల కొన్న సమస్యలపై జిల్లా కలెక్టరు ప్రవీణ్‌కుమార్ యంఎస్ఒలతో చర్చించారు. బుధవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో ఆయన నగరానికి చెందిన అయిదు యంఎస్ఒ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇటీవల ఎపి ఫైబర్ గ్రిడ్ సంబంధించిన కేబుళ్లను కట్ చేస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ సమావేశం జరిగింది.

ఈ ఫిర్యాదుకు తాము బాధ్యులము కామని యంఎస్ ఒలు తెలిపారు. అయితే లోకల్ కేబుల్ ఆపరేటర్లతో మరోసారి సమావేశం నిర్వహిస్తామని జిల్లా కలెక్టరు తెలిపారు. ఈ సమావేశంలో యంఎస్ఒలతో పాటు సమాచారశాఖ ఉప కార్య నిర్వాహక ఇంజనీరు ఎన్.వి.మహేశ్వరరావు, జిల్లా కలెక్టర్ కార్యాలయం సి సెక్షన్ సూపరింటెండెంటు రామలక్ష్మిలు పాల్గొన్నారు.

# ఘనంగా థాట్స్ ఆఫ్ లివింగ్ వార్షికోత్సవ వేడుకలు




అనకాపల్లి : థాట్స్ ఆఫ్ లివింగ్ ఆత్మజ్ఞాన యోగ ఆశ్రమం మొదటి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. లక్ష్మీదేవిపేట పాత్రునికాలనీలో ఉన్న ఆశ్రమంలో జరిగిన కార్యక్రమంలో నిపుణులచే యోగా శిక్షణా తరగుతులను నిర్వహించారు. యోగాసనాలా ప్రదర్శనను విద్యాపావని బృందంచే కనులవిందుగా చేపట్టారు. ఆయుర్వేద వైద్యశిబిరాన్ని నిర్వహించారు.

పలువురు వైద్యులచే శిబిరాన్ని నిర్వహించగా పలువురు రోగులు వైద్యసేవలను అందుకున్నారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు పడాల అప్పారావు మాట్లాడుతూ భక్తితోనే జీవానికి ముక్తి లభిస్తుందన్నారు.

అందరికీ మానసిక, ఆధ్యాత్మిక, సంతోషం, ఆనందం, ఆరోగ్యం కల్పించడమే తమ ధ్యేయంగా చెప్పారు. అనంతరం పేదలకు వస్త్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఆర్ఇసిఎస్ ఛైర్మన్ ఎన్.ఎన్.అప్పారావు, భాజపా నాయకులు గంగుపాం నాగేశ్వరరావు, ప్రజా సంఘాల నాయకులు కాండ్రేగుల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

### 25,26,27 వార్డులలో

# ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం

భీమునిపట్నం : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబడుచున్న ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా భీమిలి జోన్‌లో గల 25,26,27 వార్డులలో ఇంటింటికి పార్టీ నాయకులు బృందం పర్యటించి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలకు చెందిన ఇళ్లను సందర్శించారు. ఇళ్లు, పింఛన్లు, ఇతర పథకాల ప్రభుత్వం అందజేస్తున్న అభివృద్ధి పథకాలు గురించి వివరించారు. ఇంకా రానివార్ల పేర్లను నమోదు చేసుకున్నారు. వారికి కూడా అదేవిధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భీమిలి ఇన్‌ఛార్జి సి.హెచ్.విజయబాబు, భీమిలి టీడీపీ టౌన్ అధ్యక్షులు గంటా నూకరాజు, గాడు సన్యాసి నాయుడు, కె.నాగరాజు, డక్కన్ శ్రీను, కనకల అప్పలనాయుడు, దాసరి వెంకటేష్, శ్రీరాం, రోయల్, బి.సూర్యనారాయణ, వి.దుర్గ తదితరులు పాల్గొన్నారు.

### ప్రతిభా స్కాలర్‌షిప్స్‌లో నెం.1గా

# శ్రీ చైతన్యస్కూల్ - ఆల్‌టైం రికార్డు

విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు మార్చి 2017లో నిర్వహించిన పదవ తరగతి పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు ప్రతిభా స్కాలర్‌షిప్స్‌ను ప్రకటించారు. ఇందులో భాగంగా ప్రతి విద్యార్థికి గోల్డ్‌మెడల్, ప్రశంసాపత్రం, నగదు బహుమతిని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రదానం చేయడం జరుగుతుంది. వైజాగ్ జోన్ మొత్తంలో శ్రీ చైతన్యస్కూల్ నుండి అత్యధికంగా 15మంది విద్యార్థులు ఈ ప్రతిభా స్కాలర్‌షిప్‌కు ఎంపిక య్యారని ఉత్తరాంధ్రా ఎజిఎం. ఎం.వి.సురేష్ ఈ సందర్భంగా తెలిపారు.

మరి ఏ ఇతర స్కూల్ నుండి ఇంత సంఖ్యలో ఈ స్కాలర్‌షిప్స్‌కు ఎంపిక కాలేదని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్యస్కూల్ అకడమిక్ డైరక్టర్ సీమ ప్రతిభా స్కాలర్‌షిప్స్‌కు ఎంపికైన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యా యులకు శుభాకాంక్షలు తెలిపారు.

# హుదూద్ తుఫాన్‌కు దెబ్బతిన్న

## పరిశ్రమలకు నష్టపరిహారం ఇవ్వాలి

విశాఖపట్నం: 2012 అక్టోబర్ 12న భారీ హుదూద్ తుఫాన్ బీభత్సంతో విశాఖలోని భారీ, మధ్యతరగతి, చిన్న పరిశ్రమలతో సహా అన్నీ తీవ్రంగా దెబ్బ తిన్నాయి. ముఖ్యంగా విశాఖపట్నం జిల్లా తీవ్రంగా నష్టపోయింది. పెద్దసంఖ్యలో ఇళ్లు వివిధ స్థాయిల్లో నష్టానికి గురయ్యాయి. రైతుల పంటలు తుడిచిపెట్టుకుపోయాయి. గిరిజన ప్రాంతం, మత్స్యకారులకు తీవ్ర నష్టం వాటిల్లింది. నగరంలోని ప్రభుత్వరంగ సంస్థలు, ప్రైవేట్ భారీ, మధ్యచిన్నతరహా పరిశ్రమలు, వ్యాపార,వాణిజ్య సంస్థలు వేల కోట్లలో నష్టపోయాయి. విద్యుత్, రవాణా, సమాచార తదితర వాటికి జరిగిన నష్టం అందరికి తెలసిందే. ఈ నేపథ్యంలో పూర్తిస్థాయిలో ప్రజలను ఆదుకోకుండానే రాష్ట్ర ప్రభుత్వం "తుఫానును జయించాం" అనేపేర ఉత్సవాలు నిర్వహించుకున్నారు. పెద్దసంఖ్యలో సహాయక, పునర్ నిర్మాణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతో వున్న ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు. తుఫాన్ దెబ్బకు విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు 1000కోట్లు నష్టం వచ్చింది. దెబ్బతిన్న యంత్రాలు కాకుండా మరో రూ॥ 200కోట్లు కనీస నష్టాలు ఉంటాయి. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు గనులు కేటాయించకపోవడం వల్ల దేశంలోని ఇతర స్టీల్‌ప్లాంట్‌లకంటే 20శాతం ముడి సరుకులపై భారాలు మోస్తున్నాయి. ఈ తుఫాను వల్ల మరింత తీవ్ర ఇబ్బందుల్లో కూరుకుపోయింది. విశాఖస్టీల్‌ను ప్రైవేటీకరించడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకుంటున్నది. ఉత్పత్తి వేగంగా జరగడానికి తగిన చర్యలు చేపట్టలేకపోయారు. నష్టం వాటిల్లిన రూ.1000 కోట్లుకు ప్రభుత్వం పైసా కూడా నష్టపరిహారం కేటాయించలేదు. హూదుద్ పెను తుఫాను నుంచి పరిశ్రమలను కాపాడడంలో రాష్ట్ర ప్రభుత్వం, పరిశ్రమల యాజమాన్యాలు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడంలో పూర్తి వైఫల్యం చెందాయి. పరిశ్రమల యాజమాన్యాలు ప్రభుత్వ కనీస ప్రయత్నం చేయలేదు. హిందుస్తాన్ షిప్‌యార్డ్ రూ. 450 కోట్లు నష్టపోయింది. ఇన్సూరెన్సు ద్వారా వచ్చింది రూ. 30 కోట్లు మాత్రమే. వర్క్ ఆర్డరులేకుండా కష్టాలో వున్న హిందుస్తాన్ షిప్‌యార్డును ప్రభుత్వం కనికరించలేదు. దెబ్బతిన్న పరిశ్రమలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తుంది.

# ఈనెల 22న బీసీ గర్జనను విజయవంతం చేయాలి



విశాఖపట్నం: ఈనెల 22న రాజమండ్రిలో నిర్వహించనున్న బీసీ గర్జనను విజయవంతం చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు కోరారు. బుధవారం సీతమ్మధారలో సంఘం కార్యాలయంలో నగర అధ్యక్షుడు బుగత నరసింగరావు ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన బీసీలకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. తమ సమస్యల సాధన కోసం, భవిష్యత్ కార్యాచరణ నిర్దేశించేందుకు ఈ గర్జన ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సుమారు లక్ష మంది హాజరవుతారని, అలాగే విశాఖలో బహిరంగ సభను నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ఇప్పటికే తమ ప్రయత్నాలను ప్రారంభించామని తెలిపారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులు నరవ రాంబాబు, శ్రీనివాసరావు, కిషోర్, సాంబశివరావు, రాజగిరి ఉదయగౌరీ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మి గణపతి దేవాలయం శంకుస్థాపన



భీమునిపట్నం: భీమిలిలో తారకరామ కాలనీ 20వ వార్డులో బుధవారం లక్ష్మి గణపతి ఆలయ నిర్మాణానికి మాజీ మంత్రివర్యులు ఆర్ఎస్ డిపి అప్పల నర్సింహరాజు, భీమిలి టౌన్ అధ్యక్షులు గంటా నూకరాజు కొబ్బరి కాయలు కొట్టి శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన కార్యక్రమంనకు మాజీ కౌన్సిలర్ మైలపల్లి లక్ష్మణరావు, టీడీపీ నాయకులు, దాసరి వెంకటేష్, పి.యోగి, ఎం.సంజీవ్, ఎచ్చర్ల హరి, ఆలయ కమిటీ సభ్యులు పీతల అప్పారావు, బుత్తల అప్పారావు, ఏ.వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 14న ఉర్జావన్ కార్యక్రమం

- ఇష్రే ప్రాంతీయ కేంద్రం అధ్యక్షులు ఆచార్య కె.వెంకట సుబ్బయ్య



పోస్టర్ విడుదల చేస్తున్న ఆచార్య కె.వెంకట సుబ్బయ్య

విశాఖపట్నం : ఇండియన్ సొసైటీ ఆఫ్ హీటింగ్ రిఫ్రిజిరేటింగ్ అండ్ ఎయిర్‌కండీషనరింగ్ ఇంజనీర్స్(ఐఎస్‌హెచ్‌ఆర్ఏఇ) విశాఖ ప్రాంతీయ కేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీన ఫార్చ్యూన్ శ్రీకన్య హోటల్‌లో ఉర్జావన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు విశాఖ ప్రాంతీయ కేంద్రం అధ్యక్షులు ఆచార్య కె.వెంకట సుబ్బయ్య ఒక ప్రకటనలో తెలిపారు. హీటింగ్, వెంటిలేషన్, ఎయిర్ కండీషనరింగ్,రిఫ్రిజిరేషన్(హెచ్‌విఏసిఆర్) రంగం, ఆర్కిటెక్‌లు, నిర్మాణదారులు, కన్సల్టెంట్‌లు తమ జ్ఞానాన్ని, అనుభవాన్ని సదస్సులో పంచుకోవడం జరుగుతుందన్నారు. ఉర్జావన్ సదస్సులో మేధో ప్రసంగాలు, వస్తు ప్రదర్శనలు ఉంటాయన్నారు. భవనాలలో ఇంధన వనరుల ఆదా చేయడం, సౌర వ్యవస్థ ఏర్పాటు,హరిత భవనాలు, శీతలీకరణ వ్యవస్థ వంటి అంశాలపై దేశ వ్యాప్తంగా నిపుణుల ప్రసంగాలు, చర్చలు ఉంటా యన్నారు. మేధో మధన వేదికగా ఉర్జావన్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు.పర్యావరణ హితంగా నడచుకోవడం, దీనికి ఉపయుక్తమైన సాంకేతికతలు అభివృద్ధి చేయడం, అగ్నిప్రమాదాల నియంత్రణ, భవనాల ఆటో మేషన్, ఎనర్జీ ఎఫిషియంట్ లైటింగ్, వాటర్ ట్రీట్‌మెంట్, ఎలక్ట్రికల్స్ తదితర అంశాలపై సదస్సులో చర్చించడం జరుగుతుందన్నారు. సాంకేతిక, ఉత్పత్తు లకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని అందించే వేదికగా ఈ కార్యక్రమం నిలుస్తుందన్నారు. సుస్థిర భవనాల నిర్మాణం, పర్యావరణ హిత విధానాలను అవలంభించడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు.సదస్సులో నేవీ, స్టీల్ ప్లాంట్, ఎన్‌టిపిసి, హెచ్‌పి సిఎల్, హిందుస్థాన్ షిప్‌యార్డ్, బార్క్, ఫార్మా పరిశ్రమలు తదితర పారిశ్రామిక రంగాలు పాల్గొంటున్నాయన్నారు.

కార్యక్రమంలో పూర్వ అధ్యక్షులు బి.మధు, ఉర్జావన్ కన్వీనర్ పి.ఎన్.వి విద్యసాగర్, కార్యదర్శి జేమ్స్ ఆనంద్, కోశాధికారి డి.ఎస్.ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా జాతీయ స్థాయిలో ఎక్రిక్స్ 2018 కార్యక్రమాన్ని ఫిబ్రవరి 22 నుంచి 24వ తేదీ వరకు బెంగళూరులో నిర్వహిస్తున్నామన్నారు.

# కేబుల్ రంగంపై జిఎస్‌టి పన్ను భారాన్ని తొలగించాలి

## రూరల్ జిల్లా కేబుల్ ఆపరేటర్ల సంఘం నాయలకుల డిమాండ్లు



మాట్లాడుతున్న నాయకుడు ఈశ్వరావు



ర్యాలీ నిర్వహిస్తున్న ఆపరేటర్లు



ఆర్డీఓ కార్యాలయం ఆందోళన చేస్తున్న కేబుల్ ఆపరేటర్లు

అనకాపల్లి : కేబుల్ రంగంపై జి.ఎస్.టి. పన్ను భారాన్ని తొలగించాలని రూరల్ జిల్లా కేబుల్ ఆపరేటర్ల సంఘం నాయకులు కె.వి.ఎస్. ప్రకాష్, అడ్డురోడ్డు చిన్న ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. బుదవారం అనకాపల్లి ఎస్.బి.ఐ. బ్యాంకు ఎదురుగా ఉన్న విజయ్ కుమార్ సమావేశమందిరంలో రూరల్ జిల్లా కేబుల్ ఆపరేటర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతూ కేబుల్ టి.వి.ని పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు వినియోగిస్తారని అటువంటి రంగంపై జిఎస్‌టి. భారం వేయడం ఎంతవరకు సబబు అని వారు ప్రశ్నించారు. పేదలపై ప్రభావం చూపె జి.ఎస్.టి పన్ను భారాన్ని తొలగించాలని అన్నారు. ముఖ్యంగా డిజిటలైజేషన్‌లో భాగంగా సెటాప్ బాక్సు సాకుగా చూపి ఎం.ఎస్.ఓ.లు లోకల్ ఆపరేటర్లపై అధిక భారం మోపే కుట్రను కేబుల్ ఆపరేటర్లందరూ ఐక్యంగా ఉండి ఎదురుకోవాలని అన్నారు. లేని పక్షంలో కేబుల్ ఆపరేటర్లు ఉనికిని కోల్పోయి ఉపాధి చూపిస్తున్న కేబుల్ రంగం కుదైలైపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇకనైనా ఎంఎస్‌ఓలు మొండి వైఖరిని విడనాడి ఆపరేటర్ల సంఘాలతో చర్చలు జరిపి ఇరువురికి ఆమోద యోగ్యమైన అంగీకారినికి రావాలసిని అవసరం ఉందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఎ.పి.ఎస్.ఎఫ్.ఎల్.(ఫైబర్‌గ్రిడ్) పథకం ద్వారా రాష్ట్ర ప్రజలకు ఇంటింటికీ ట్రిపుల్ ప్లే సర్వీసులు (టి.వి., ఇంటర్‌నెట్, టెలిఫోన్)ను కేవలం రూ149లకే అందిస్తుందని అన్నారు. ఈ పథకం అందరికీ త్వరిత గతిన చేరుకోవడానికి సెటాప్ బాక్సులను ఉచితంగా ప్రజలకు అందివ్వాలని, ఆపరేటర్లకు రుణాలు ఇవ్వాలని, ప్రతి గ్రామానికి ఒ.ఎఫ్.సి ఫైబర్ వైరును ఏర్పాటు చేయాలని, ఈ ట్రిపుల్ ప్లే సర్వీసులను కేవలం ఎంఎస్‌ఓలతో సంబందం లేకుండా నేరుగా లోకల్ ఆపరేటర్ల ద్వారా మాత్రమే అందివ్వాలని కోరారు. ఎన్నో లక్షల మందికి ఉపాధిని కల్గిస్తున్న ఈ రంగాన్ని ఒక చిన్న కుటీర పరిశ్రమగా గుర్తించి రుణాలు, రాయితీలు ఇవ్వాలని అన్నారు. అనంతరం వందలాది మంది కేబుల్ ఆపరేటర్లు బ్యానర్లు, జెండాలు పట్టుకొని ర్యాలీగా బయలు దేది పెదనాలుగు రోడ్ల కూడలి మీదుగా ఆర్.డి.ఓ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం ఆర్.డి.ఓ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు.

అనంతరం కార్యాలయ అధికారులకు వినతి పత్రం అందించారు. అధికారుల ద్వారా తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వై.విజయ్‌కుమార్, వడ్డాది రమణ, నాగేశ్వరరావు, రమేష్, దాడి ఈశ్వరరావు, డి,రాజు, కె.ధర్మరాజు, ఎ.కాశి, తానాం అప్పారావు అధిక సంఖ్యలో కేబుల్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# నల్లరేగులపాలెంలో ఇంటింటికి తెలుగుదేశం

## పలు సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి



సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు

సబ్బవరం: మండలంలోని నల్లరేగుల పాలెం, నారుపాడు, అయ్యన్నపాలెంలో ఇంటింటికి తెలుగుదేశం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పాల్గొని ముందుగా అయ్యన్నపాలెం గ్రామంలో ఎన్టీఆర్ గృహాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం నల్లరేగులపాలెం, నారుపాడు గ్రామాల్లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందని రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణమాఫీ చేసిందని అన్నారు. దేశంలోని చంద్రబాబు చేసిన రుణ మాఫీ ఏ రాష్ట్రం కూడా చేయలేదని గర్వంగా చెప్పుకున్నారు. ప్రతి పేదవానికి ఇల్లు నిర్మించుకునే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఒక ఇంటికి లక్షా యాభై రూపాయలు మంజూరు చేసిందని అన్నారు. ఇది తిరిగి తీర్చక్కర్లేదని అన్నారు. ముందుగా ఇంటింటికి వెళ్ళి గ్రామాల్లో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఇసిఎస్ ఛైర్మన్ కొటాన అప్పారావు, మండల పార్టీ అధ్యక్షుడు మిడతాడ మహలక్ష్మినాయుడు, గవర అప్పారావు, శరగడం శంకరరావు, దొడ్డి ప్రకాష్, కె.గడ్డిప్పా, గండి దేముడు, మడ్డు సూర్యనారాయణ, కె.రాజు, గేదెల సత్యనారాయణ, కోరాడ శ్రీను, పల్ల తాతారావు, ఆకుల గణేష్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు గురువారం పల్లె నిద్ర చేయాలి

## జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

విశాఖపట్నం: నియోజకవర్గాల ప్రత్యేకాధికారులు మరుగుదొడ్ల నిర్మాణానికి యాక్షన్ ప్లాన్ తయారుచేసి పూర్తి గావించాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం సిఎం వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.

గురువారం జిల్లా, మండల అధికారులు గ్రామాలలో రాత్రి బస చేసి మరుగుదొడ్ల నిర్మాణాలపై అవగాహన కలిగించాలన్నారు. డిఆర్‌డిఎ ఎపిఎంలతో ఈ విషయంపై సమన్వయం చేసుకోవాలన్నారు.

సర్పంచులు, జెడ్‌పిటీసీలు, ఎంపీటీసీలతో చర్చించాలని, ఈ విషయంలో ఉన్నతంగా పనిచేసిన సర్పంచులకు సత్కారాలు గావించాలన్నారు. విద్యార్థులకు సామాజిక కార్యక్రమాలలో భాగస్వామ్యాలను చేసి నిబంధనల ప్రకారం హెచ్‌ఎంలు మార్కులివ్వాలన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం మార్చి నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. రేపటి నుండి ఒకటి రెండు వారాలు ప్రయోగాత్మకంగా కాంపైన్ మోడల్‌లో ఒడిఎఫ్ పనులు నిర్వహించాలన్నారు. ప్రతి సోమవారం ఈ విషయంపై రివ్యూ చేస్తానన్నారు. వైర్లెస్ సెట్లలో గ్రామాల స్థాయిలో పురోగతిని సమీక్షిస్తానన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

## పల్లెనిద్రతో సత్ఫలితాలు

కలెక్టరు మొదలు జిల్లాస్థాయి అధికారులు అంతా గ్రామాలు తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో గ్రామాల్లో ఉన్న సమస్యలను స్వయంగా చూసి తెలుసుకుని చేపట్టాల్సిన చర్యలను అధికారులు స్వయంగా పర్యవేక్షించే పరిస్థితి నేడు ఉన్నది. అందువల్ల ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలన్నీ సమర్థంగా అమలు జరుగుతున్నాయి. నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు చేరుతున్నాయా లేదా అన్నది గ్రామస్థాయిలో పర్యవేక్షణ ఉంటున్నది. గ్రామీణ వృత్తి జీవితాలతో ఉన్న వివిధ సామాజిక సమూహాల అభివృద్ధికి చేపట్టిన సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయి. తెలంగాణ ఆవిర్భావం నుంచి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో దేశంలోనే తనదైన ప్రత్యేకతను చాటుకున్న రాష్ట్ర ప్రభుత్వం పాలనా విధానాల్లోనూ నూతనాధ్యాయాన్ని సృష్టించింది. ఈ క్రమంలోనే ప్రజల ముంగిటకు పాలనను తీసుకెళ్లేందుకు, పాలనా సౌలభ్యం కోసం కొత్తగా 21 జిల్లాలను ఏర్పాటు చేస్తూ గతేడాది దసరా పండుగ సందర్భంగా చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నది. కొత్త జిల్లాల ఏర్పాటుతో ఈ ఏడాది కాలంలో ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువైంది. ఈ నేపథ్యంలో బుధవారం జిల్లా కేంద్రాలలో కలెక్టరేట్ల నిర్మాణానికి శంఖుస్థాపనలు జరుగుతుండటం ఓ అద్భుత ఘట్టం. ఈ నిర్మాణం చేపడుతున్న కలెక్టరేట్ భవనాలు జిల్లా పాలనా కార్యాలయాలుగానే మిగిలిపోవడంలేదు. సమీకృత కలెక్టరేట్లుగా సకల సదుపాయాలు కలిగి ఉంటాయి. జిల్లాస్థాయి ప్రభుత్వ పాలనా కార్యాలయాలన్నీ ఒకే సముదాయంలో ఉంటున్నాయి. పద్దెనిమిది జిల్లాల్లో కొత్తగా నిర్మించనున్న కలెక్టరేట్లన్నింటినీ సమీకృత పాలనా, పర్యవేక్షక, సంక్షేమ కార్యాలయాలుగా రూపుదిద్దనున్నారు. వీటి నిర్మాణానికి 1,032 కోట్లను కేటాయించడం చూస్తే వాటి ప్రాధాన్యం అర్థమవుతున్నది. సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల కలెక్టరేట్ల శంఖుస్థాపనలకు స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ వెళ్తున్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఆయా జిల్లాల నుంచి ప్రభుత్వంలో మంత్రులుగా ప్రాతినిధ్యం వహిస్తున్న వారు కలెక్టరేట్లకు శంఖుస్థాపన చేస్తారు. ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాన్ని చేపట్టి కూడా గొప్పలు పోవటమేనా అని రంధ్రాన్వేషకులు అనవచ్చు. అయితే గత పాలనలో ప్రభుత్వ కార్యాలయాల పనితీరు అంతంత మాత్రంగా ఉండేది. వివిధ కార్యాలయాలు జిల్లా కేంద్రంలో నలుమూలలా అక్కడొకటి, ఇక్కడొకటి విసిరేసినట్లుగా ఉండేవి. వాటి పనితీరు, సమన్వయ లోపం తో పాలనా నిర్వహణలో ఎదురైన ఇబ్బందులు, ప్రజలు ఎదుర్కొన్న కష్టాలు అన్నీఇన్నీ కావు. ఇలాంటి సమస్యలన్నింటికీ పరిష్కారంగా నేడు జిల్లా పాలనా కార్యాలయాలన్నీ ఒకే సముదాయం లో ఉండేట్లు సమీకృత కలెక్టరేట్లు రూపుదిదుకోనున్నాయి. దీంతో పాలనలో వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం ఏర్పడుతుంది. ప్రజలు తమ పనుల కోసం వివిధ కార్యాలయాలకు తిరుగకుండా ఒకేచోట చేసుకోవచ్చు. గతంలో అయితే ప్రతి జిల్లా సగటు జనాభా సుమారు 35 లక్షలుగా ఉండేది. ఇప్పుడు పది జిల్లాల స్థానంలో 31 జిల్లా ల ఏర్పాటుతో దాదాపు పదకొండు లక్షల జనాభాకు ఒక పాలనా విభాగంగా జిల్లాలు ఏర్పాటు అయ్యాయి. వీటికి అనుగుణంగానే 25 కొత్త రెవెన్యూ డివిజన్లు, 125 కొత్త మండలాలు ఏర్పాటయ్యాయి. ఏదైనా ప్రాంతం సుస్థిరాభివృద్ధి సాధించాలంటే శాంతిభద్రతలకు ఎనలేని ప్రాధాన్యమున్నది. ఇందుకోసం ప్రభుత్వం ప్రాంతాలవారీగా ప్రజల రక్షణ, సౌకర్యార్థం నాలుగు పోలీస్ కమిషనరేట్లను, పోలీస్ సబ్ డివిజన్లను, సర్కిళ్లను, పోలీస్‌స్టేషన్లను ఏర్పాటుచేసి ప్రజల శాంతియుత జీవనానికి అండగా నిలుస్తున్నది. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యల కారణంగా రాష్ట్ర సాధనోద్యమంలో ప్రధాన ఆకాంక్షగా ఉన్న ప్రజల ముంగిట పారదర్శక పాలన ఇప్పుడు అనుభవంలోకి వస్తున్నది. జిల్లాస్థాయిలో ప్రజలకు అవసరమైన ఏ పనయినా సమీకృత కలెక్టర్ సముదాయంలో అడుగుపెట్టి సాయంత్రం కల్లా పూర్తి చేసుకొని కాగితం చేతిలో పట్టుకొని ఇంటికి ముఖం పట్టే పాలనా సౌకర్యం అందుబాటులోకి వస్తున్నది. కలెక్టరు మొదలు జిల్లాస్థాయి అధికారులు అంతా గ్రామాలు తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో గ్రామాల్లో ఉన్న సమస్యలను స్వయంగా చూసి తెలుసుకుని చేపట్టాల్సి న చర్యలను అధికారులు స్వయంగా పర్యవేక్షించే పరిస్థితి నేడు ఉన్నది. అందువల్ల ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలన్నీ సమర్థంగా అమలవుతున్నాయి. నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు చేరుతున్నాయా లేదా అన్నది గ్రామస్థాయిలో పర్యవేక్షణ ఉంటున్నది.

## హెల్మెట్ ధరించండి .. ప్రాణాలు కాపాడుకోండి




అచ్యుతాపురం : హెల్‌మెట్ దరించండి ప్రాణాలు కాపాడుకోండి అంటూ అచ్యుతాపురం పోలీసులు, సెజ్‌లో గల పిల్‌కింగ్‌టన్ పరిశ్రమ ఉద్యోగులు ప్రజలకు అవగాహన కలిగించారు. బుధవారం స్థానిక పోలీసులు, పిల్‌కింగ్‌టన్ పరిశ్రమ ఉద్యోగులు కలిసి హెల్‌మెట్‌లు దరించి పిల్‌కింగ్‌టన్ పరిశ్రమ నుండి అచ్యుతాపురం నాలుగు రోడ్ల కూడలి వరకూ హెల్‌మెట్‌లు దరించి ద్విచక్ర వాహనాలు నడపాలంటూ బారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా అచ్యుతాపురం పోలీస్ ష్టేషన్ అదనపు ఎస్ఐ మళ్ళేశ్వర్రావు మాట్లాడుతూ హెల్‌మెట్‌లు దరించకుండా వాహనాలు నడపడం ద్వారా అనేక మంది విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటు న్నారన్నారు. ద్విచక్ర వాహనం నడిపేవారు హెల్‌మెట్ దరించాలని, ఫోర్ వీలర్ నడిపేవారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ దరించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదన్నారు. అలాగే ట్రాఫిక్ నిబందనలు తప్పనిసరిగా పాటించాలన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలకు వంట పాత్రలు పంపిణి



మాడుగుల : మండలంలోని తాటిపర్తి పంచాయితీలో 4 అంగన్‌వాడీ కేంద్రాలకు బుధవారం వంటపాత్రలను పంపిణి చేసారు. తాటిపర్తి పంచాయితీ పరిదిలో గల కాశీపురం,బిల్లలపాలం, చినకూర్ననాధపురం,తాటిపర్తి గ్రామాల అంగన్‌వాడీ కేంద్రాలకు 20వేలు రూపాయిల విలువ చేసే వంటలపాత్రాలను ఎంపిపి ఓంద్రు గంగమ్మ, మండల టిడిపి అద్యక్షుడు మజ్జి రామారావు ల అద్వర్యంలో వీటిని అందిచారు.

ఈకార్యక్రమంలో సర్పంచ్ శీరా రామలక్ష్మి, వార్డుమెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## తారకరామా రిజర్వార్ గండిద్వారా వృధాగా పోతున్న సాగునీరు



మాడుగుల : మండలంలోని తారకరామా రిజర్వాయర్ గంతలో పడిన గండిద్వారా సాగునీరు వృధాగా పోతుందని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం తారకరామా ఆయకట్టు రైతులు మాట్లాడుతూ ఎనిమిది గ్రామాలకు సంబందించి 3444 ఎకరాల భూములకు సాగునీరును అందించే తారకరామా రిజర్వాయర్ గండిని పూడ్చక పోవడం వలన గత 30 ఏళ్లుగా తమ భూములకు సాగునీరు అందకుండా పోతుందన్నారు. రిజర్వాయర్ గండిని పూడ్చి ,పూర్తి కాలువలు నిర్మిస్తే రెండు పంటలకు సరిపడా సాగునీరు లభిస్తుందన్నారు. పదిరోజుల క్రితం మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు రిజర్వాయర్ మరమ్మతులు 8.70 కోట్లు మంజూరైనట్లు ప్రకటించారు. దీనిపై చోడవరం (డబ్ల్యు ఎస్ఎమ్) ఈ.ఈ రమేష్ బాబుని సంప్రదించగా నిధులు మంజూరైనప్పటికి తమకు ఇంకా జీవో రాలేదన్నారు. నిధులకు సంబందించిన ఈదేశాలు రాగానే మరమ్మతులు పనులు ప్రారంభిస్తామన్నారు.

## వంటర్లపాలెంలో వైఎస్ఆర్ కుటుంబ కార్యక్రమం



మాడుగుల : మండలంలోని వంటర్ల పాలెం గ్రామంలో వైసిపి నాయకులు దండి సన్యాసయ్యదొర(బాల) ఆద్వర్యంలో వైఎస్ఆర్ కుటుంబ కార్యక్రమంల నిర్వహించారు. ఈసందర్భగా ఆయన మాట్లాడుతూ రైతురుణమాఫీ, డ్వాక్రా రుణమాఫీ, నిరుద్యోగ బృతి వంటి హమీలను తెలుగుదేశం ప్రభుత్వం పూర్తిగా నెరవేర్చలేకపోయిందన్నారు. వైఎస్ఆర్ పాలన అమలులోకి వస్తే నవరత్నాల పథకాలతో పేద ప్రజలును ఆదుకోవడం జరుగుతుందని అందురు వైఎస్ఆర్ కుటుంబంలో చేరాలని కోరారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు దాడి సన్యాసిరావు, సకల రమణ, కాటిపాము గోవిందరావు, పిన్నమరెడ్డి సత్యన్నారాయణ, బోమ్మిశెట్టి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## సమయం కవి

## విరాట్పురుషుని విశ్వరూపం

విరాట్ స్వరూపంలో భూత, భవిష్యత్, వర్తమాన విశ్వం అంతా కనపడుతుంది

1. ఆవరణాలు : ఇవి విరాట్పురుషుని శరీరాన్ని కప్పి ఉన్నాయి.

భూమి, నీరు, వాయువు, ఆకాశము, అహంకారము, మహత్తత్వము

యీ శరీరంలో ధారణకు ఆశ్రయమైన విరాట్పురుషుడు ప్రకాశిస్తున్నాడు

ఆ మహాత్ముని అరికాలు - పాతాల లోకం

కాలిమునివ్రేళ్లు, మడమ, చీల - రసాతలం,

మండలు - తలాతలం

పిక్కలు - సుతలం

మోకాళ్లు- వితలం, అతలం

కటి ప్రదేశం - మొలభూతలం

బొడ్డు - ఆకాశం

వక్షస్థలం - గ్రహాలు, తారకలు, నక్షత్ర లోకం

మెడ - మహర్లోకం

ముఖం - జనలోకం

శిరస్సు - సత్యలోకం

భుజదండాలు - ఇంద్రాదులు

చెవులు, దిక్కులు - శ్రోత్రం శుధం

ముక్కుపుటాలు - అశ్వినీ దేవతలు

ముక్కు - గంధం

... (సశేషం)...

...కవితా రచన

ప్రొ.అప్పాజి భగవాన్

## పంచాంగం

మాసం : అశ్వీయుజ ; తిథి : సప్తమి ఉ. 10.14
ఆరుద్ర మ. 12.56 వ.రా. 12.08ల 1.37

గురువారం 12-10-2017

**మేషం** : ఉద్యోగులకు పై అధికారుల ఒత్తిడి కలుగుతుంది. అవసరాలకు అనుకున్న సమయానికి ధనం చేతికి అందుతుంది. రాజకీయ నాయకులకు అనుకూలం. నూతన వ్యాపారములు చేయువారికి అనుకూలించును. ఆరోగ్యం బాగుంటుంది. పాత సన్నిహితులను కలుసు కుంటారు. **వృషభం** : దూర ప్రయాణములు చేస్తారు. దర్ఘీరోగులు మాత్రం జాగ్రత్త అవసరం. పెద్దల సహకారం కలుగును. శరీర ఒత్తిడి అలసట ఎక్కువగా ఉంటుంది. నిరుద్యోగులకు ఉపశమనం కలుగుతుంది. పెద్దల సహకారం కలుగును. **మిథునం** : దూరపు బంధువులతో ఇష్టాగోష్ఠి చేస్తారు. నూతన సినీ రంగంలో ప్రవేశించు వారికి గుర్తింపు కలుగుతుంది. విందు, వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం బాగుండును. **కర్కాటకం** : వృత్తి వ్యాపారాలు చేయువారు ముఖ్యమైన నిర్ణ యాలు తీసుకుంటారు. ఆధ్యాత్మిక, దైవ, సేవా కార్యక్రమాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. మీ బాధ్యతలు ఇతరులకు అప్పగించవద్దు. ఎంత సంపాధించినా ధనం నిలబెట్ట లేకపోతారు. మీ ప్రత్యర్థుల విష యంలో అప్రమత్తంగా మెలగండి. సహోద్యోగులు మనసు తెలిసి వ్యవహరిస్తారు. **సింహం** : ఆర్థిక విషయాలలో ప్రోత్సాహకరంగా వుంటుంది. కష్టమైన పనులన్నింటిని దిగ్విజయంగా పూర్తిచేస్తారు. ఉద్యోగస్తులు ఒత్తిళ్ళు, ప్రలోభాలకు దూరంగా ఉండటం మంచిది. కుటుం బీకులు మీ అభిప్రాయాలతో ఏకీభవిస్తారు. కొబ్బరి, పండ్ల, పూల, కూరగాయలు, చిరు వ్యాపారులకు పురోభివృద్ధి. **కన్య** : బంధుమిత్రులను కలుసుకుంటారు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి. మీ మనస్సుకు ఆనందం కల్గించే పరిణామాలు చోటు చేసుకుంటాయి. ఆర్థికంగా లాభం. ప్రియతముల వైఖరిలో మార్పు, ఆనం దం కలుగుతుంది. **తుల** : బంధువుల ఆకస్మిక రాక మీకు ఎంతో ఆశ్చ ర్యానికి గురి చేస్తుంది. ఏదన్న అమ్మకానికి చేయు ప్రయత్నాలలో సఫలీకృతులు కాగలరు. నిరుద్యో గులకు సదవకాశాలు లభించినప్పటికిని వాటిని సద్వినియోగం చేసుకొలేకపోతారు. ఓర్పు పట్టుదలతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. పొదుపు ఆవశ్యకతను గుర్తిస్తారు. **వృశ్చికం** : రిటైల్, రియల్ ఎస్టేట్ రంగాల వారు కీలక నిర్ణయాలు తీసుకుంటారు. కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడుపుతారు. మీరు మార్పు కోసం ఆరాటపడతారు. కొత్త ఆలోచనలు మీ మదిలో మెదులు తుంటాయి. **ధనుస్సు** : బ్యాంకు వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల అవ సరం. పెద్దల ఆరోగ్యము గురించి ఆందోళన చెందుతారు. గృహమునకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. ప్రైవేటు సంస్థలలోని వారికి పనిభారం అధికమవుతుంది. **మకరం** : వృత్తి వ్యాపారాలకు సంబంధించి ముఖ్యమైన నిర్ణయాలు తీసు కుంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్ల ధోరణి ఆందోళన కలిగిస్తుంది. మిత్రులను కలుసుకుంటారు. సోదరీ, సోదరులతో ఏకీభవించలేరు. ఉద్యోగస్తులు అధికారులతో సంభాషించు నప్పుడు మెళుకువ అవసరం. **కుంభం** : బ్యాంకుల ఆర్థిక సంస్థలతో వాయిదా పడతాయి. స్త్రీలు టి.వి.ఛానెళ్ళ కార్యక్రమాల్లో రాణి స్తారు. విద్యార్థుల్లో మనోధైర్యం, ఏకాగ్రత నెలకొంటాయి. దూర ప్రయాణాలు, పుణ్యక్షేత్రాల సందర్శ నలకు పథకాలు రూపొందిస్తారు. మీ అలవాట్లు, బల హీనతలు గోప్యంగా ఉంచటం క్షేమదాయకం. ఖర్చులు పెరిగే ఆస్కారం ఉంది. **మీనం** : వృత్తి పరమైన సమా వేశాలకు అను కూలం. లక్ష్యసాధనకు మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. న్యాయ, బోధన కళారంగాలవారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. రుణయత్నాల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కుంటారు.

## శుభ ఫలితాలనిచ్చే సుబ్రమణ్యస్వామి

## సంకీర్తన



ఒకే శరీరంలో ఆరుముఖాలు పన్నెండు చేతులు గల కార్తికేయునికి సహాయకులుగా పార్వతిదేవి నూపురం నుంచి తొమ్మిది మంది వీరులు జనించారు. వీరబాహు, వీరకేసరి, వీర మహేంద్ర, వీర మహేశ్వర, వీర పురంధర, వీర రాక్షస, వీర మార్తాండ, వీరాంతక, వీర ధీర అని వారిని పిల్వడం జరుగుతోంది. విష్ణు ఆదేశం మేరకు శివుడు ఆ బాలుని నుంచి ప్రణవోపదేశం పొందాడు. ఆ కారణంగా సుబ్రహ్మణ్యేశ్వరుడికి, శివగురు, స్వామినాథ, దేశిక అనే పేర్లు వచ్చాయి. కుమారస్వామి ఇంద్రుని కుమార్తె అయిన దేవయానిని, శివమూర్తి కుమార్తె వల్లీదేవిని వివాహమాడాడు. అలాగే ఆ స్వామి నెమలిన తన వాహనంగానూ, కోడి పుంజును తన ధ్వజంగానూ చేసుకున్నాడు. ఆ కారణంగా స్వామి శిఖివాహనుడు, కుక్కుట ధ్వజుడయ్యాడు. సుమ్రహ్మణ్యేశ్వ రుడి ధ్వజమందు కోడి పుంజు ఉంటుంది. కో అనే ధ్వని ప్రణవమును సూచిస్తుంది. జ్ఞాన భానూదయము నకు ధ్వని సంకేతం. అలాగే స్వామి వాహనమైన నెమలి పురివిప్పి నర్తించునపుడు ఓంకార రూపంలో ఉంటుంది. ఆ కారణంగా స్వామిని ప్రణవ స్వరూపుడిగా చెబుతారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని సేవించే సమయంలో ఉరగేశ్వ రాయనమః మహోరణాయనమః అని కీర్తించడం జరుగుతోంది. వల్లీదేవి స్వరూపంలో ఉన్నదని, స్వామి కూడా సర్ప రూపంలో ఉంటాడని పురాణాల ద్వారా అవగతమవుతోంది.తెలుగు రాష్ట్రాలలో సుబ్రహ్మణ్య షష్ఠి పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపు కుంటారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు ఈ పర్వదినం రోజున స్వామికి ఘనంగా పూజలు నిర్వహిస్తారు. సుబ్రహ్మణ్య షష్టిరోజున వేకువజామునే నిద్రలేచి తలంటు స్నానం చేస్తారు. అనంతరం సుబ్రహ్మ ణ్యేశ్వరునికి సమర్పించడానికి చిలీ (నువ్వులు, బెల్లంతో కలగలిపినది) తయారుచేసి, కొబ్బరికాయలు, అరటిపళ్ళు, పాలు, కోడిగుడ్లతో బయలుదేరుతారు. సుబ్రహ్మణ్యే శ్వరుడు సర్పాకారుడు కావడం వల్ల సమీప ప్రాంతాలలో ఉన్న పుట్టలకు చేరుకుని పుట్టను శుద్ధిచేసి, పసుపు, కుంకుమ బొట్లు, అందమైన ముగ్గులతో అలంకరిస్తారు. అనంతరం, పాలు కోడి గుడ్లను పుట్టలలోవేసి, ప్రసాదాలను, కొబ్బరి కాయలను నివేదిస్తారు. స్వామిని భక్తితో పూజిస్తూ, భజన గీతాలు, భక్తి పాటలతో కీర్తిస్తారు. అనంతరం పుట్ట మన్నును తమ చెవులకు రాసుకుంటారు. అలా చేయడంవల్ల తమకు చెవికి సంబం ధించిన వ్యాధులు దరిచేరవని నమ్ముతారు.అలాగే మహిళా భక్తులు, పుట్టలో పాలుపోసి, పుట్ట చుట్టూ భక్తి శ్రద్ధలతో ప్రదక్షిణలు చేస్తారు. సంతాన ప్రాప్తికోసం స్వామిని మనసావాచా ఆరాధిస్తారు. పిల్లలు, స్వామికి ప్రణామాలు అర్పించి మందుగుండు సామాను కాలుస్తారు. అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే సుబ్రహ్మణ్య ఆరాధన శక్తిని, ఐశ్వర్య మహద్భాగ్యాలను కల్గిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. ఆ సుబ్రహ్మణ్యే శ్వరుని అపార కృపా రసామృతం అందరిమీదా వెల్లివిరియాలని మనసావాచా అందరూ పూజిస్తారు. శివపార్వతుల తనయుడైన కుమారస్వామి గంగాదేవి గర్భంలో పెరిగాడు. ఆమె భరించ లేకపోవడంతో, ఆ శిశువు రెల్లుపొదల్లో జారిపడింది. ఆ శిశువును కృత్తికా దేవతలు ఆరుగురు స్తన్యమిచ్చి పెంచారు. జారిపడినందున ఆ శిశువునకు స్కందుడని, రెల్లుగడ్డిలో ఆవిర్భవించడంతో శరవణుడని, కృత్తికా దేవతలు పెంచడంతో కార్తికేయుడని కుమారస్వామి అని పిలు స్తారు. ఇక సుబ్రహ్మ ణ్యునికి ఉన్న ఆరుముఖాలకు ప్రత్యేకతలు ఉన్నాయి. మయూర వాహనాన్ని అధిరోహించి కేళీ విలాసాన్ని ప్రదర్శించే ముఖం, పరమేశ్వరునితో జ్ఞానచర్చలు జరిపి ముఖం, శూరుడనే రాక్షసుని వదించిన స్వరూపానికి ఉన్న ముఖం, శరణు కోరిన వారిని సంరక్షించే ముఖం, శూలాయుధ పాణియై వీరుడిగా ప్రస్ఫుటమయ్యే ముఖం, లౌకిక సంపదల్ని అందించే ముఖం ఇలా ఆరు ముఖాల స్వామిగా ఆనందదాయ కుడిగా స్వామి కరుణామయుడిగా భక్తులచే నీరాజనాలు అందు కుంటున్నాడు. అందుచేత ఆషాడ మాస శుక్లపక్ష పంచమి, షష్ఠి పుణ్యదినాల్లో భక్తులు స్వామిని విశేషంగా సేవిస్తారు. వీటిని స్కందపంచమి, కుమార షష్ఠి పర్వదినాలు జరుపుకుంటారు. స్కంద పంచమి, షష్ఠి రోజుల్లో శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామిని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తే సకల సంపదలు, సుఖవంతమైన జీవితం చేకూరుతుందని పురో హితులు చెబుతున్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## చదువు ఒక్కటేకాదు

లక్కవరపుకోట: విద్యార్థులకు చదువుతో పాటు ఇతర అతి ముఖ్యమైన విషయాల్లో అవగాహన ఉపాధ్యాయులు కలిగించాలని మండల విద్యాశాఖాధికారి సిహెచ్. ఈశ్వరరావు చెప్పారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు వ్యక్తిగత ఆరోగ్యంపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులకు ఎంఆర్‌సి భవనంలో బుధవారం నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంలో విద్యార్థులకు భోజనానికి ముందు, తర్వాత చేతులు కడుగుకునే విషయమై ముఖ్యమంగా అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ మాట్లాడం జరిగింది. విద్యార్థి పరిపూర్ణ ఆరోగ్యవంతుడుగా ఉంటే చదువుల్లో రానిస్తాడనే విషయాన్ని ఉపాధ్యాయులు విద్యార్థులను వ్యక్తిగత ఆరోగ్యంపై చైతన్యవంతులను చేయాలన్నారు. 53 ప్రభుత్వ పాఠశాలల నుంచి ఒక్కొక్క ఉపాధ్యాయుడు శిక్షణకు హాజరుకాగా రిసోర్సు పర్సన్‌లు లక్ష్మి, నాగేశ్వరరావు శిక్షణ ఇచ్చారు.

# అగ్రిగోల్డ్ బాధితులంతా తమ డిపాజిట్లు వివరాలు ఆన్‌లైన్‌లో తప్పక నమోదు చేయించుకోవాలి



విజయనగరం: స్థానిక జిల్లాలో అగ్రిగోల్డ్‌లో వివిధ పథకాలు క్రింద పెట్టుబడులు పెట్టిన డిపాజిట్‌దారులందరూ తమ డిపాజిట్ల వివరాలతో కూడిన ఒరిజినల్ బాండ్లును, ఒరిజినల్ బ్యాంకుఖాతా పుస్తకం, ఒరిజినల్ రశీదులు, ఒరిజినల్ ఆధార్‌కార్డులు తీసుకొని తమకు కేటాయించిన పరిశీలనా కేంద్రం వద్దకు అధికారుల పరిశీలన నిమిత్తం తీసుకురావాలని జిల్లా ఎస్పీ జి.పాలరాజు ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా సంబంధిత పత్రాల నకళ్ళును ఒక జత తమ వెంట తీసుకొని, పరిశాలనా కేంద్రంకు స్వయంగా హాజరుకావాలన్నారు. ఒరిజినల& బాండ్లును సంబంధిత అధికారులు పరిశీలించి, వాటి వివరాలను ఆన్‌లైను వెబ్‌సైట్‌లో పొందుపరుస్తారన్నారు. ఇందు కోసం ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. గతంలో డిపాజిట్‌దార్లు తమ వివరాలను ఆన్‌లైనులో నమోదు చేసుకున్నట్లయితే, వారి వివరాలు ఆన్‌లైనులో సక్రమంగా నమోదు అయ్యాయో లేదో పరిశీలనా కేంద్రంకు వారికి నిర్ధేశించిన తేదిన వచ్చి పరిశీలన చేయించు కోవాలన్నారు. ఇంత వరకు ఆన్‌లైనులో డిపాజిట్‌దార్ల వివరాలు నమోదు చేయించుకోని వారు తప్పనిసరిగా తమకు నిర్ధేశించిన సమయంలో పరిశీలనా కేంద్రంకు తమ ఒరిజినల్ బాండ్లు, ఒరిజినల్ బ్యాంకు ఖాతా పుస్తకం, ఒరిజినల్ రశీదులు ఒరిజినల్ ఆధార్ కార్డులను తీసుకొని రావాలన్నారు. ఈ డాక్యుమెంట్ల పరిశాలనను జిల్లా వ్యాప్తంగా నిర్ధేశించిన పరిశాలనా కేంద్రాలు వద్ద తే.12-10-17ది ఉదయం 9 గం॥ల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు చేపడుతామని ఆయన తెలిపారు. స్థానిక పోలీసు అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు డిపాజిట్‌దార్లు అన్ని పత్రాలు తీసుకొని పరిశాలనా కేంద్రంకు రావాలన్నారు. ఈ వివిరాలు సేకరించే కార్యక్రమం సుమారు 40 రోజులు కొనసాగు తుందని, డిపాజిట్‌దార్లు అనవసరమైన ఆందోళనకు గురికాకుండా తమకు నిర్ధేశించిన తేదిన అన్ని వివరాలు తీసుకొని పరిశాలనా కేంద్రంకు హాజరై, వివరాలు ఆన్‌లైనులో నమోదు చేయించుకోవా లన్నారు. కావున, అగ్రి గోల్డ్‌లో డిపాజిట్లు చేసిన వారంతా తమ ఒరిజినల్ అన్ని వాటి నకళ్ళును తమ వెంట తీసుకొని సంబంధిత పరిశీలనా కేంద్రంకు వారికి నిర్ధేశించిన తేదిన హాజరుకావాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఏయే మండలాలకు చెందిన అగ్రి గోల్డ్ డిపాజిట్‌దార్లు ఏయే పరిశీలనా కేంద్రం వద్ద హాజరుకావాల్సింది, వాటిని పరిశీలించే అధికారుల ఎవరూ అన్న విషయాలను నిర్వహించేది స్థానిక పోలీసులు ఆయా గ్రామాల వారిగా, డిపాజిట్‌దార్లుకు సమాచారాన్ని అందిస్తారని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.

### గౌరీ పరమేశ్వరుల నిమజ్జనం సందర్భంగా

## అన్న సంతర్పన



కొత్తవలస: ఈ మండలం పాతసుంకరపాలెం గ్రామంలో గౌరీ- పరమేశ్వరుల నిమజ్జనం సందర్భంగా గ్రామంలో బుధవారం అన్న సంతర్పన జరిగింది. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా గౌరీ పరమేశ్వరుల ఉత్సవం జరపడం జరుగుతుందని ఉత్సవ నిర్వాహకులు పెదిరెడ్ల సూరిబాబు, బెహరా విష్ణు తెలిపారు. ఆలయ ఆవరణలో 1001 దీపాలంకరణతో ఊరేగింపులతో, నిమజ్జన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. అన్నసంతర్పనలో కొత్తమహోరమి, ఎర్రవానిపాలెం, బలిఘట్టం, పాతసుంకరపాలెం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### గిరిజన సంక్షేమ గురుకులంల్లో

## ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి

విజయనగరం: గిరిజన సంక్షేమ గురుకులంల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులకు భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్య వర్గ సభ్యుడైన అడ్డురి పైడితల్లిదొర డిమాండ్ చేశారు. గురుకుల విద్యకు అంతర్జాతీయస్థాయికి తీసుకెళ్ళడమే లక్ష్యం అన్నది రాష్ట్ర ప్రభుత్వ గురుకుల కార్యదర్శి దేవర వాసు గార్కి ప్రత్యేక భవ్య వందనములు తెలుపుతూ సంఘం తరుపున హర్షం వ్యక్తం చేస్తున్నాం జిల్లా పర్యటనలో గురుకుల కార్యదర్శి దేవర వాసు గారికి సంఘంతరుపున వినతిపత్రం ఇవ్వడం జరిగింది. స్థానికులందరూ స్పందించి తర్వత నోటిఫికేషన్ విడుదల చేస్తారని గిరిజన గురుకులంలో ఖాళీ ఉన్నా పోస్టులకు ప్రత్యేకంగా గిరిజనాలచే భర్తీచేయాలని, రాష్ట్రంలో అన్ని ఐఆర్‌డిఏ పరిధిలో ఉన్నా ఖాళీగా ఉన్నా పోస్టులకు గిరిజనాలచే ప్రత్యేంగా భర్తీ చేయాలని అలాగే గిరిజన ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేసిన వారిలో అమర్‌నాథ్, శ్రీను, దొర, బంగారుదొర, రమేష్, శ్రీను, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్ధులకు ఏకరూప దుస్తులు పంపిణీ



విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేసిన స్కూల్ కమిటీ చైర్మన్

కొత్తవలస: ప్రభుత్వం అందిస్తున్న పథకా లను విద్యార్థులు సద్వినియోగం చేసు కోవాలని కొత్తవలస పాఠశాల కమిటీ చైర్మన్ కర్రి సూర్యనూకరాజు అన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ఏకరూప దుస్తులను బుధవారం పంపిణీ చేసారు. విద్యార్థులకు 2 జతల చొప్పున ప్రభుత్వం దుస్తులు అందించిందని, వీటిని సక్రమంగా వినియోగిం చుకొని, మంచి చదు వుల చదవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు సిహెచ్. శ్రీరాంమూర్తి, ఉపాధ్యా యులు జి.చిన్న, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



లైసెన్స్ తప్పనిసరి అని ఎస్ఐ డోల వెంకన్న అన్నారు. బుధవారం డముకు సంతలో ఆటో, జీపు డ్రైవర్లకు లైసెన్స్‌లు, వాహన రికార్డులు తప్పని సరిగా ఉండాలని అన్నారు. మీతి మీరి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావవద్దని అన్నారు. చిన్న చిన్న వయసులో వాహనాలు సరదాగా నడిపి ప్రాణాలమీదకు తెచ్చుకోవద్దని. చెడు వ్యసనాలకు బానిస కావద్దని అన్నారు. ఈ కార్యాక్రములో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోస్టల్‌లో ఉద్యోగమేళకు విశేష స్పందన



కోస్టల్‌లో ఉద్యోగమేళకు హజరైన విద్యార్ధులు

కొత్తవలస: ఈ మండలం నరపాం వద్దగల కోస్టల్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం జరిగిన ఉద్యోగమేళకు విశేష స్పందన లభించిందని ప్రిన్సిపాల్ డా॥ విఆర్‌కె నరసింహారాజు తెలిపారు. నిరుద్యోగ యువతి యువకులకు ఉద్యోగం కల్పించే అవకాశం రావడం మా కళాశాల అదృష్టమని అన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించడానికి ఇన్‌ఫోసిస్, టాటా సర్వీసెస్, ఐసిఐసిఐ బ్యాంకు, రిలయన్సు వంటి 22 కంపెనీలు ముందుకు రావడం మంచిది అన్నారు. కళాశాల ట్రైనింగ్ ప్లేస్‌మెంటు అధికారి డా॥ ఎ.శ్రీనివాసరావు మాట్లాడుతూ రెండు, మూడు రోజులలో అభ్యర్ధుల వివరాలు ప్రకటిస్తామన్నారు.

ఉద్యోగమేళకు 850 మంది అభ్యర్ధులు హాజరయ్యారని తెలిపారు.

### ప్రజాశక్తి విలేకరిపై దాడి చేసిన వారిపై

## కేసు నమోదు చేయాలి

### ఎన్‌జెఎఫ్ అధ్యక్షులు అప్పలరాజు

నర్సీపట్నం : పెదబయలు ప్రజాశక్తి రూరల్ విలేకరి చెండా మత్సరాజు పై దాడికి పాల్పడిన జన్మభూమి కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ పైసాబు త్రినాధ్‌పై పోలీసులు కేసు నమోదు చేయాలని నర్సీపట్నం జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు ఎం.అప్పలరాజు హెచ్చరించారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ విలేకరులపై దాడులు హేయమైన చర్య అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో వార్తా సేకరణ చేస్తున్న వారికి ప్రత్యేక గౌరవాన్ని ఇవ్వాలని కోరుతున్నామన్నారు.

వారికి రక్షణ కల్పించా లన్నారు. ఎటాక్స్ కమిటీ స్పందించాలని కోరారు. ఈ సమావేశంలో ఏపిడబ్ల్యూజెఎఫ్ జిల్లా గౌరవఅద్యక్షులు వడ్లమూరి అప్పారావు, కార్యవర్గ సభ్యులు పఠాన్ బషీర్, సుబ్బారావు, శంకర్, రామ్‌కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అప్పలరాజు

### అగ్రిగోల్డ్ బాధితులు

## పత్రాలు తీసుకురండి

### పరవాడ ఎస్ఐ జి.వెంకటరావు



పరవాడ:పరవాడమండలములో గల అగ్రిగోల్డ్ భాధితులు కోసము బసవతారక్ రామణగర్‌లో గల కమ్యూనిటిహల్ గురు వారము నుండి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తారనిపరవాడఎస్ .ఐ.వెంకటరావు అన్నారు. బుధవారము అయన స్థానిక విలేకర్లుతో మాట్లడుతూ గురువారము నుండి కౌంటర్లు ఏర్పాటు చేయడము జరుగుతుందని అన్నారు.

మండలములో మొత్తము రెండువేల ఎనిమిది వందల తోంబై అరుమంది మాత్రమేఅగ్రిగోల్డ్ భాధితులుమీసేవలోఅఫ్ లోడ్ చేసుకున్నారు. వీరుమెదటిరోజు నూటయాభై మందికి రెండోరోజు నుండి మూడువందల మందిచొప్పునకౌంటర్లు వద్దకుతమవద్దవున్న పత్రాలను తీసుకోనిరావాలని చెప్పారు.అగ్రిగోల్డ్ భాధితలు ఎవరూ ఎరోజురావాలని పరవాడ పోలీసు స్టేషన్లలోవి వివరాలు ఉన్నాయనిఅన్నారు.ప్రతియెక్కఅగ్రిగోల్డ్ భాధితులు అందరూ ఈఅవకాశాన్నిసద్వ నియోగం చేసుకోవాలినిఎస్ .ఐ.వెంకటరావు అన్నారు.

ఇప్పడువరకు మీసేవలోనేరిజిస్ట్రేషన్ చేసుకోలేని అగ్రిగోల్డ్ భాధితులు ఎవరైన ఉంటేవెంటనే మీసేవకువెళ్ళి అఫ్ లోడ్ చేసుకోవాలని పరవాడసబ్ ఇన్స్పెక్టర్ జి.వెంకటరావు అన్నారు.

తమవద్ద వున్న పత్రాలుఅనగా ఒరిజనల్ బాండుపేపర్లు మరియు జెరాక్స్ కాఫీ,రిసిప్టుఒరిజనల్ మరియు జెరాక్స్ కాఫీ, అధార్ కార్డుజెరాక్స్ కాపి, బ్యాంకుపాస్ పుస్తకముజెరాక్స్ కాఫీలు తప్పనిసరిగా పట్టుకొనిరావాలని అయన అన్నారు.

## పల్లెల అభివృద్ధి చేసింది టీడీపీయే



జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

### మంత్రి తనయుడు రాజేష్

నాతవరం : పల్లెల అభివృద్ధి చేసింది టీడీపీ ప్రభుత్వమేనని మంత్రి అయ్యన్నపాత్రుడు తనయుడు చింతకాయల రాజేష్ అన్నారు. నాతవరం మండలం మాధవనగరం గ్రామంలో బుధవారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో తిరుగుతూ టీడీపీ సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం రాజేష్ మాట్లాడుతూ మంత్రి హయాంలో నియోజక వర్గంలో ఎంతో అభివృద్ధి చెందు తుందన్నారు. నాతవరం మండలంపై మంత్రి ప్రత్యేక దృష్టిసారించారన్నారు. ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు మాట్లాడుతూ మండలంలోని మాధవనగరం ఎంతో అభివృద్ధి జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కరక సత్యనారాయణ, తాండవ రిజర్వాయర్ చైర్మన్ పారుపల్లి కొండబాబు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లాలం అబ్బారావు, గ్రామ మాజీ జెడ్పీటీసీ రేగటి మంగ, మాజీ ఎంపిటిసి మల్లేశ్వరరావు, జన్మభూమి కమిటీ సభ్యులు ప్రవీణ్‌కుమార్, నంబారు బాబురావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### సాగర్‌నగర్ ఓ ఇంట్లో

## విజిలెన్స్ అధికారుల సోదాలు

**అక్రమంగా నిల్వ వుంచిన 3.2 లక్షల విలువగల 12.2 టన్నుల పి.డి.ఎస్ రైస్ గుర్తించిన అధికారులు**



విశాఖపట్నం : గుడ్లవానిపాలెం సాగర్ నగర్ ప్రాంతంలో ఒ ఇంట్లో విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు బుధవారం ఉదయం సోదాలు నిర్వహించారు. పూర్ణ మర్కెట్ ప్రాంతానికి చెందిన బొడ్డసింగ్ సంతోష్ అనే వ్యక్తి గుడ్లవానిపాలెం సాగర్ నగర్ ప్రాంతంలో ఒ ఇంట్లో పిడిఎస్ బియాన్ని అక్రమంగా నిల్వ వుంచి వ్యాపారం సాగిస్తానట్లుగా సమచారం అందుకున్న విజిలెన్స్ అదికారులు సోదాలు నిర్వహించి . 3 .2 లక్షల విలువగల12 .2 టన్నుల పి.డి.ఎస్ రైస్ గుర్తించి సీజ్ చేశారు . కేసు నమోదు చేస్తామని పేర్కొన్నారు. విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ ఎస్ .పి డి .కోటేశ్వరరావు నేతృత్వంలో జరిగిన సోదాల్లో డి .ఎస్.పి .సి .ఎం నాయుడు, సిఐ మాలికార్జున్, సివిల్ సప్లై ఆర్ఐ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### జిందాల్ పరిశ్రమలో వైఎస్ఆర్‌టియుసి గౌరవ అధ్యక్షులుగా గుడివాడ రాజేశ్వరరావు ఎన్నిక

కొత్తవలస: ఈ మండలం, అప్పన్నపాలెం వద్ద గల జిందాల్ స్టయిన్‌లెస్ స్టీల్ కర్మాగారంలో వైఎస్ఆర్‌టియుసి గౌరవ అధ్యక్షులుగా గుడివాడ రాజేశ్వరరావుని ఎన్నుకున్నట్లు కార్మికులు బుధవారం ప్రకటించారు. జిందాల్ కర్మాగారంలో నాల్గవ కార్మిక వర్గంగా నూతన కార్మిక వర్గం ఏర్పడింది. స్థానిక శ్రీనివాస ఫంక్షన్ హాల్ నందు నూతనంగా ఎన్నుకున్న నాయకున్ని కార్మికులు, నాయకులు ఘనంగా సన్మానించారు. వైఎస్ఆర్‌టియుసి సంఘం ప్రధానకార్యదర్శి పి.అప్పారావు అధ్యక్షతన అభినందన సభ జరిగింది.

## కార్మికుల హక్కులను నిరంతర పోరాటం సాగిస్తా - రాజేశ్వరరావు



వైఎస్ఆర్‌టియుసి గౌరవ అధ్యక్షున్ని రాజేశ్వరరావుని ఘనంగా సన్మానించిన నాయకులు

కొత్తవలస: జిందాల్ కర్మాగారంలో కార్మికుల హక్కుల పరిరక్షణకోసం నిరంతర పోరాటం సాగించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, తనను ఎన్నుకున్న కార్మికుల రుణం తీర్చుకుంటానని వైఎస్ఆర్‌టియుసి అధ్యక్షునిగా ఎన్నికైన గుడివాడ రాజేశ్వరరావు అన్నారు. జిందాల్ కార్మికులు నన్ను ఎన్నుకొని, నాకు గురుతర భాద్యతలు పెట్టారని, విశ్వాసంగా, నిజాయితీగా కార్మికుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. నియోజిక వర్గంలో అనేక పరిశ్రమలు రావాలని, అందరికి ఉపాది కలగాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. జిందాల్ యాజమాన్యానికి, కార్మికు లకు, నాయకులకు అందరికి ధన్యవాదాలు తెలిపారు. రాజేశ్వరరావు ఎన్నికకావడం పట్ల పలువురు నాయకులు హర్షం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కొత్తవలస, వేపాడ మాజీ ఎమ్మెల్యే, జెడ్‌పిటిసిలు గొరపల్లి జయప్రకాష్, దుల్ల మహేష్, నీలంశెట్టి గోపమ్మ, మోకాల కస్తూరు, ఎఎంసి మాజీ వైస్‌చైర్మన్ జగన్నాధం, పిల్లు అర్జునుడు, పెంటాజీ, వెంకన్నపాత్రుడు, సతీష్, కార్మిక నాయకుడు జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.

**మహారాజశ్రీ అనకాపల్లి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**I.A.9/2015 IN O.S 199/2007**

**బిట్వీన్**

**బొబ్బరి అప్పారావు & అదర్స్ ...వాదులు/పిటీషినర్స్**

**అండ్**

**బొబ్బరి సాంబమూర్తి & అదర్స్ ...ప్రతివాదులు/రెస్పాండెంట్లు**

**టు**

**మేడిశెట్టి జానకి, W/o. గణేష్, బొబ్బరివారి వీధి, కశింకోట గ్రామం, కశింకోట మండలం.**

**నోటీసు**

పై పిటీషినర్లు/వాదులు దాఖలు చేసుకున్న దావా యందు 2వ ప్రతివాది బొబ్బరి అప్పన్న గారి కుమారుడు సన్యాసిరావు గారి వారసులను పై దావా యందు ప్రతివాదులుగా చేర్పించుటకు అయిన 443రోజులు ఆలస్యమును మాఫీ చేయమని పై పిటీషనర్లు/వాదులు సెక్షన్-5 లిమిటేషన్ ఏక్ట్ ప్రకారం పై పిటీషన్ దాఖలు చేసుకునియున్నారు. సదరు పై పిటీషన్ నందు మీ హాజరుకై పై కోర్టు వారు **తేదీ: 24-10-2017దీకి** వాయిదా వేసియున్నారు. కావున సదరు రెస్పాండెంట్ అయిన మేడిశెట్టి గణేష్ గారి భార్య జానకి గారు పై తేదీ అనగా **తే 24-10-2017దిన ఉదయం 10:30 ని॥లకు** స్వయముగా కాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు యందు హాజరై పై పిటీషన్ యందు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొనవలెను. లేనియెడల మహారాజశ్రీ కోర్టు వారు మీ పరోక్షమున అవసరమైన తీర్పు ఇవ్వగలరని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

అనకాపల్లి
Dt 10-10-2017

**K.P.V.రమణయ్య**
**అడ్వకేట్,**
**D.No.7-8-13**
**అనకాపల్లి**
**సెల్ నెం: 98493 72565**

## లఘు చిత్రానికి ఎంపికయిన
# శ్రీ ప్రకాష్ విద్యార్థిని

పెద్దాపురం : శ్రీ ప్రకాష్‌లో జరిగిన లఘు చిత్ర పోటీలలో జాతీయ ఎన్‌సిసి లఘు చిత్రానికి శ్రీ ప్రకాష్ సినర్జ్ స్కూల్ ఎంపిక అయినట్లు శ్రీ ప్రకాష్ డైరెక్టర్ సిహెచ్ విజయ ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్ర తెలంగాణ డైరెక్టర్ ఎన్‌సిసి నిర్వహించిన స్వచ్ఛ, సంకల్ప స్వచ్ఛ సిద్ధి షార్ట్ ఫిల్మ్ పోటీలో శ్రీ ప్రకాష్ విద్యార్థులు నిర్మించిన లఘు చిత్రానికి తృతీయ స్థానం వచ్చిందని, శ్రీ ప్రకాష్‌కు చెందిన కె. నీలిమకు ఈ స్థానం దక్కిందని తెలిపారు. ఈ నెల 5వ తేదీన సికింద్రాబాద్‌లో ఆంధ్ర తెలంగాణ డైరెక్టర్ ఆఫ్ జనరల్ ఎయిడ్ కమాండర్ పి. మహేశ్వర్ చేతుల మీదుగా ఈ పతకాన్ని స్వీకరించినది. బహుమతి పొందిన లఘు చిత్రం జాతీయ స్థాయిలో పోటీకి ఎంపికైనట్లు తెలిపారు.

## ఎక్సైజ్ దాడులలో నలుగురు అరెస్టు
### 20 లీటర్ల సారా స్వాధీనం

పెద్దాపురం : పెద్దాపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పరిధిలో కాకినాడ డిప్యూటీ కమిషనర్ వి. అరుణ కుమార్ ఆదేశాల మేరకు పెద్దాపురం డివిజన్ పరిధిలో విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఈ దాడులలో రంగంపేట మండలం, మర్రిపూడి గ్రామానికి చెందిన ఇద్దరు, గండేపల్లి మండలం తాళ్ళూరు గ్రామానికి చెందిన వారుఇద్దరు వద్ద నుండి 20 లీటర్ల సారా, 2400 లీటర్ల బెల్లపు ఊటను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ నాగభూషణం తెలిపారు.

ఈ దాడులలో ఎస్ఐ కృష్ణప్రసాద్, రాంబాబు, సుబ్రహ్మణ్యం సిబ్బంది పాల్గొన్నారు.

## ఆక్వా రైతులతో సమావేశం

యానాం : స్థానికంగా ఉన్న ఆక్వా రైతులతో రెయ్యిల పెంపకంపై అవగాహన సదస్సుకు పుదుచ్చేరి కలెక్టర్ పి. పార్దిబన్ ముఖ్య అతిధిగా హాజరై అవగాహన కల్పించారు. బుధవారం మధ్యాహ్నం స్థానిక పరిపాలనాధికారి కార్యాలయంలో పలువురు ఆక్వా రైతులతో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదుచ్చేరి, కారేకల్‌లో రెయ్యిలు సాగుచేసేందుకు వీలు లేదని, యానాంలో రెయ్యిలు సాగుచేసేందుకు పుష్కలంగా అవకాశాలున్నాయన్నారు. ఈ సాగును ఆక్వా రైతులు సద్వినియోగం చేసుకుని మంచి దిగుబడితో ఆర్థిక లాభాలును పొందాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు, మత్స్య శాఖ సబ్ ఇన్‌స్పెక్టర్ దడాల దొంతయ్య , ఆక్వా రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ పార్టీల నాయకులతో సమావేశం

యానాం : ఓటర్ల నమోదు కార్యక్రమంపై వివిధ పార్టీల నాయకులతో పుదుచ్చేరి ఎన్నికల అధికారి కలెక్టర్ పార్దిబన్ సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ 1 నుండి అక్టోబర్ 14 వరకు 45 ఓటరు నమోదు కేంద్రంలో ఓటరు నమోదు కార్యక్రమంపై వివిధ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి చర్చించారు. ఓటర్ల నమోదు కార్యక్రమానికి అన్ని పార్టీల నాయకులు, ప్రజలు సహకరించాలని ఏమైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని పలు అంశాలపై చర్చించారు.

పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, డిఎంకె, అన్నా డీఎంకె, బిజెపి పార్టీలకు చెందిన నాయకులు, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మన ఆరోగ్యం కోసమే స్వచ్ఛభారత్
### కార్పొరేటర్ ప్రసన్న



కాకినాడ : మన ఆరోగ్యం కోసం స్వచ్ఛతేసేవ కార్యక్రమాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారని దానికి మనమందరం భాగస్వాములు కావడం వలన మన పరిసరాలు పరిశుభ్రంగా మారతాయని 36వ డివిజన్ కార్పొరేటర్ సాలగ్రామ లక్ష్మీప్రసన్న పేర్కొన్నారు.బుధవారం తమ వార్డులోవినుకొండ వారి వీధి ప్రజలతో స్వచ్ఛతే సేవ కార్యక్రమాన్ని చేపట్టారు.పరిసరాలు శుభ్రంగా ఉంటే డెంగ్యూ,మలేరియా,వంటి రోగాలు వ్యాపించవన్నారు.ఈ కార్యక్రమంలో భాజాపా జిల్లా అధ్యక్షుడు మాల కొండయ్య, పైడా వెంకట నారాయణ,నందమూరి వినోద్, ఎన్.సాయి, సూర్యనారాయణమూర్తి, పెదిరెడ్డి రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## 16వ తేదీ నుండి శ్రీ సత్య దీక్షలు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం నందు 20-10-2017 వ తేదీ అనగా శుక్రవారం నుండి 18-11-2017 వ తేదీ శనివారము వరకు కార్తీక మాసములో క్షిరాద్రి ద్వాదశి 1-11-2017 వ తేదీ బుధవారం పంపాసరోవరము నందు శ్రీ స్వామివారి తెప్పోత్సవం మరియు కార్తీక పౌర్ణమి 4-11-2917న శ్రీ స్వామివారి గిరిప్రదక్షణ మరియు జ్వాలా తోరణము అంత్వంత వైభవంగా నిర్వహించబడును.ఈ సంవత్సరం శ్రీ సత్య దీక్ష కాలము 16-19-2017 సోమవారం నుండి 12-11-2917 ఆదివారము వరకు మరియు స్త్రీలకు ప్రత్యేకంగా 18 రోజులు దీక్ష 25-10-2017 నుండి 12-11-2017 వరకు 9 రోజులు దీక్ష 3-11-2017 నుండి 12-11-2017 వరకు దీక్షలు తీసుకోవచ్చును.ఇందులో భాగంగా సత్య దీక్షలకు గాను గిరిజన ప్రాంతీయులకు దీక్ష వస్త్రాలు, పూజా సామాగ్రి , మాలలు ఉచితంగా ఇవ్వబడునని అధికారులు తెలియజేసారు.అదేవిధంగా 11-11-2017న కొండపై పడి పూజా కార్యక్రమం నిర్వహించ బడును.1-11-2017న క్షిరాబ్ది ద్వాదశి సందర్భంగా కొండ దిగువ సుబ్బరాపురం వద్ద సాక్షి గణపతి ఆలయం నుండి కొండపైకి సత్య జ్యోతి కార్యక్రమం నిర్వహించబడును. 16-11-2017 గురువారం బహుళ త్రయోదశి మాస శివ రాత్రి సందర్భంగా జోతిర్లింగార్చణ జరుగును.కార్తీక మాసము సందర్భంగా యాత్రికులు రద్దీ మరియు స్వామివారి తెప్పోత్సవం,గిరి ప్రదక్షిణ జ్వాలా తోరణము మరియు పంపా హరతులు కార్యక్రమాలు దిగ్విజయంగా నిర్వహించుటకు ఈ నెల 13వ తేదీన పెద్దాపురం ఆర్డీవో అధ్యక్షతన మరియు పోలీసు, మెడికల్ తదితర శాఖల జిల్లా అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం జరుగును.కార్తీక మాసము సందర్భంగా అన్నదానంలో గతంలో మాదిరి గానే ముఖ్యమైన పర్వదినాలలో పులిహోర, దద్దోజనం వితరణ చేయబడును.డోనర్లకు మరియు కళ్యాణ భక్తులకు భోజన సదుపాయాలు కల్పించబడును.అలాగే కార్తీక మాసములో భక్తుల సౌకర్యార్దమై వసతి కొరకు గదులను కరెంటు బుకింక్ లో మాత్రమే ఇవ్వబడును.

అడ్వాన్స్ రిజర్వేషన్ చేయబడదు. పర్వదినములలో సుప్రభాతం మరియు వ్రతములు తెల్లవారుఝామున 1గంటకు సర్వదర్శనములు తెల్లవారుఝామున 2 గంటలకు ప్రారంభించబడును.యాత్రికుల రద్దీని దృష్టిలో ఉంచి అంతరాలయ దర్శన మును శీఘ్ర దర్శనముగా అమలు పరచబడును.( శ్రీ స్వామివారి పర్వదినములలో శ్రీ స్వామివారి నిత్య కళ్యాణం ఉదయం 11గంటల నుండి ప్రారంభించబడును.పరిపాలన సౌలభ్యం దృశ్య భక్తుల సౌకర్యార్దము శ్రీ సత్యసాయి సేవాదళం శ్రీ వారి సేవా మరియు ఎన్ ఎస్ ఎస్ ,ఎన్ సిసి వాలంటీర్ల యొక్క సేవలను వినియోగించబడును తెప్పోత్సవం సందర్భంగా కొండదిగువున పంపా సరోవరం వద్ద విద్యుత్ దీపాలరంకరణ ప్రత్యేక ఆకర్షణగా ఉండును.ఈ ఏర్పాట్లును కార్యనిర్వహ ణాధికారి ఈరంకిజగన్నాధరావు చైర్మన్ ఐవి రోహిత్, పిఆర్వో తులా. రాముడు.మరియు ట్రస్ట్ బోర్డుసభ్యుల పర్యవేక్షణలో జరుగును.

## మొక్కలు నాటిన పుదుచ్చేరి కలెక్టర్



యూనాం : స్థానిక మహాత్మా గాంధీ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో పుదుచ్చేరి కలెక్టర్ పార్దిబన్ వివిధ మొక్కలను నాటారు. బుధవారం ఉదయం పుదుచ్చేరి నుండి ఓట్ల నమోదు కార్యక్రమాన్ని పరిశీలించేందుకు విచ్చేసిన ఆయన స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి పరిరక్షించుకోవాలని, తద్వారా పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యతగా మెలగాలన్నారు.

ఈ కార్యక్రమంలో పరిపాలనా ధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు, మునిసిపల్ కమిషనర్ గౌరీ సరోజిని, విద్యా శాఖాధికారి కాలే సాయినాధ్, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి చింతా రామజోగి, అంగన్‌వాడీ టీచర్లు, వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


## మత్స్యకార మహిళా సమాఖ్యలకు నిధి

కాకినాడ : జిల్లాలోని కోస్తా ప్రాంతాల్లోని మత్స్యకార గ్రామాల్లో వివిధ విపత్తుల నుంచి కాపాడేందుకు ప్రత్యేక నిధి ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ కార్తికేయ మిశ్రా వెల్లడించారు. కలెక్టరేట్ నుంచి ఆయన డివిజన్, మండల స్థాయి అధికారులతో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై దూరదృశ్యమాధ్యమం ద్వారా సమీక్షించారు. జిల్లాలోని 12 మండలాల్లోని 133 మత్స్యకార మహిళా సమాఖ్యలకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ఫ్) ఈ నిధి కింద రూ.4,22,94,000 మంజూరు చేసిందని కలెక్టర్ తెలిపారు. ఈ నిధులతో మత్స్యకార గ్రామాల్లో జీవన ప్రమాణాలు పెంపొందించే కార్యక్రమాలు చేపడతామన్నారు. పారిశుద్ధ్యం, వ్యక్తిగత మరుగుదొడ్లు, ఆహార భద్రత, వైద్య, ఆరోగ్య కార్యక్రమాలు అమలు చేస్తామని, 133 మహిళా సమాఖ్యలకు రూ.3.18 లక్షలు మంజూరు చేశారని తెలిపారు.

## హిందూలపై జరుగుతున్న విషప్రచారం వెంటనే ఆపాలి : హిందూ పరిరక్షణ సమితి
### - కంచె ఐలయ్య... రంజిత్ ఓఫిర్‌ను అరెస్టు చేయాలి



కాకినాడ : హిందూ సామాజిక వర్గాలపై జరుగుతున్న విషప్రచారాలను వెంటనే ఆపివేసి హిందూ ధర్మాన్ని పరిరక్షించాలను హిందూ ధర్మ పరిరక్షణ వేదిక, హిందూ ధర్మారక్షా సమితి ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు ఈ సందర్భంగా హిందూ ధర్మరక్ష సమితి రాష్ట్ర అధ్యక్షుడు చేదులూరి గవరయ్య మాట్లాడుతూ కోమట్లు సామాజిక స్మగ్లర్లు కోమట్లు అనే పుస్తకంద్వారాను,గతంలో ఆధ్యాత్మిక పాసిష్టులు బ్రాహ్మణులు అనే పుస్తకంద్వారాను, హిందూధర్మంలో ఉన్నకులాలను టార్గెట్ చేసి కులాలమధ్యవిషబీజాలను నాటటుతున్న కంచెఐలయ్యను వెంటనే అరెస్టు చేయాలని డిమాంగ్ చేసారు.రంజిత్ ఓఫిర్ అనే క్రైస్తవ బోధకుడు హైందవ క్రైస్తవం అనే తన రచనల ద్వారా వేదాలలో యేసు ఉన్నాడని ప్రచారం చేస్తూ హిందువుల మనోభావాలను కించపరస్తున్నారని, హిందువుల నివాసాల మద్య చర్చిలను నడుపుతూ అమాయకపు హిందువులను ప్రలోభాలకు గురి చేస్తున్నారని ఆరోపించారు.అనుమతి లేని చర్చిలనువెంటనే తొలగించాలన్నారు.హిందూ ధర్మ రక్షాసమితి డిమాండ్లనుఅమలు పరచనిచో జరిగే పరిణామాలాకు ప్రభుత్వం, అధికార యంత్రాంగం బాద్యత వహించాలన్నారు.అనంతరం డిఆర్వో కు వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో గుంటూరు, తూర్పు, పశ్చిమ, కృష్ణ, శ్రీకాకుళం, నెల్లూరు, రామలసీమ జిలాల్లనుండి వచ్చిన పీఠఆశ్రమాధిపతులు, రాష్ట్ర కార్యదర్శి కెవి.రామకృష్ణ, శివ, స్వామి,సదానంద మాంజేటి గోపాలకృష్ణ, చలసాని బలరామయ్య,జి.నారాయణ స్వామి, నిత్యానందస్వామి, టి.శ్రీరామ్, జయంతి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





ఇన్‌సైడర్ -2017 పోటీలలో ప్రతిభ సాధించిన ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులను సత్కరిస్తున్న ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలల అకడమిక్ కో-ఆర్డినేటర్ బి.ఇ.వి.ఎల్.నాయుడు తదితరులు

## 15 నుండి అగ్రిగోల్డ్ బాధితుల వివరాలు నమోదు
### ఎస్పీ.విశాల్ గున్ని



కాకినాడ : ఉభయ రాష్ట్రాల హైకోర్టు ఆదేశాల మేరకు ఈ నెల15నుండి20వరకు తూర్పు గోదావరి జిల్లాలో అగ్రిగోల్డ్ బాధితుల నమోదు కార్యక్రమం జరుతుందని ఎస్పీ విశాల్ గున్ని వెల్లడించారు.బుధవారం కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూతో జిల్లాలో సుమారు 16914మంది డిపాజిటర్లు ఉన్నారన్నారు.బాధిత అగ్రిగోల్డ్ డిపాజిటర్లు వారి వివరాలను వెబ్‌సైట్‌లో పొందు పరచడానికి జిల్లాలోని 53మండలల పోలీసు స్టేషన్‌లలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసామన్నారు. శంఖవరం, రౌతులపూడి మండలాలలకు సంబంధించి అన్నవరం దేవాదాయ సత్రంనందు, ముమ్మిడివరం లో పోలీసు స్టేషన్ సమీపంలో దేవస్థానం సత్రం నందు, కోటనందూరులో మదర్ పిజీ కళాశాల ,తునిలో రోటరీక్లబ్, పిఠాపురంలో కోట ఫంక్షన్ హాల్, కాకినాడ అర్బన్‌త్రీటౌన్ పోలీసుస్టేషన్ వెనుకమొత్తం 74కౌంటర్లు ఏర్పాటు చేసామన్నారు. రోజుకు 150నుండి200డిపాజిట్ దారుల వివరాలు నమోదుకుచర్యలు చేపట్టామన్నారు. ఈ నెల 15నుండి 20వరకు నమోదు పక్రియ కొనసాగు తుందన్నారు. డిపాజిట్ దారులు తమ ఒరిజనల్‌బాండ్, బ్యాంకు లావాదేవిల వివరాలు,ఆధార్‌తో పాటు ఒక సెట్ జెరాక్స్ కాపీలు తీసుకొనిరావాలన్నారు. అలాగే ఎవరైనా స్థానికంగా నివాసం లేకపోయినా,అనారోగ్యంతో రాలేకపోయినతమతరుపున నామినీలను వారియొక్క గుర్తింపుకార్డులు,లీగల్‌హెయిర్ తోపాటు డాక్టర్ సర్టిఫికెట్‌తో రావాలన్నారు. డిపాజిట్ దారులు ఎటువంటి ఆందోళనలకు గురి కానవసరంలేదని అందరు సహకరించాలని స్పష్టంచేసారు.

## కౌన్సిలర్ ఆదిబాబుకు మాతృవియోగం



అమలాపురం : స్థానిక 2వార్డు కౌన్సిలర్ ఆశెట్టి ఆదిబాబు తల్లి ఆశెట్టి భారతి(70) మంగళవారం మృతిచెందారు. భారతి స్థానిక పురపాలకసంఘం 2004-2009 సం,, లో కౌన్సిలర్ గా పనిచేసి మంచిపేరుతెచ్చుకున్నారు.ఈమె గత కొంతకాలంగా అనారోగ్యంతో బాదపడున్నారు.ఆమెకు ముగ్గురు కుమారులు, ఆశెట్టి ఆదిబాబు కుటుంభ సభ్యులను ఉపముఖ్యమంత్రి,హెూంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప,స్థానిక శాసనసభ్యులు అయితాబత్తుల ఆనంద రావులు పోన్‌లో పలకరించి సంతాపం తెలియచేసారు. మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టర్ మెట్లరమణబాబు, డిఎస్‌పి ఎవిఎల్ ప్రసన్నకుమార్, సిఐ వైఆర్‌కె శ్రీనివాస్, బౌతికకాయాన్ని సందర్శించి నివాళ్లులర్పించారు.మట్టా మహాలక్ష్మీప్రభాకర్,పరమట శ్యామ్,గంపల దుర్గాప్రసాద్,వలవల శివరావు, ఎంపిపి బొర్రా ఈశ్వర్రావు,జెడ్‌పిటిసి అధికార జైయవెంకటలక్ష్మీబాబ్జి, తదితరులు కుటుంబసభ్యులను పరామర్శించారు.

సంతాపం : మాజీకౌన్సిలర్ మామిడిపల్లి రాంబాబు ఆద్వర్యంలో బుధవారం శ్రీదేవి మార్కెట్ సెంటర్‌లో ఆశెట్టి మాజీ కౌన్సిలర్ ఆశెట్టి భారతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈసందర్భంగా రాంబాబు మాట్లాడుతూ భారతమ్మ కౌన్సిలర్‌గా వార్డు ప్రజలకు పలుసేవలను అందించి వార్డుప్రజలవద్ద,టిడిపి పార్టిలోను మంచి పేరుదెచ్చుకున్నారని అన్నారు.

ఈసభలో నల్లా రాంబాబు, గంగాబత్తుల కొండ,నల్లా అప్పారావు,మామిడిపల్లి శ్రీను, నల్లా రామేష్, గంగాబత్తుల వెంకన్న, నందెపు సాయిబాబు తదిరులు పాల్గోన్నారు.

## ఆదిత్య పీజీ కళాశాలలో ప్రపంచ బాలికా దినోత్సవం




విశాఖపట్నం : ఆదిత్య పీజీ కళాశాలలో జరిగిన ప్రపంచ బాలికా దినోత్సవ సదస్సులో ముఖ్య అతిధులుగా కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి.శ్రీనివాసరావు, ఆదిత్య విద్యాసంస్థల సమన్వ యకర్త శ్రీ బి.ఇ.వి.యల్. నాయుడుగారు, శ్రీమతి డి.బ్యూలా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో బి.ఇ.వి.యల్.నాయుడుగారు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచంలో 10-19 సం॥ల కౌమరదశ ఆడ పిల్లలు 68 కోట్లు మంది ఉన్నారని, వారికి సరియైన దన్ను అందిస్తే 2030 నాటికి వీరు ప్రపంచదేశాల ఆర్థిక స్థితిగతులను ప్రభావితం చేయగల స్థాయికి చేరుకోగలరని అందువల ఆడ పిల్లల శక్తిని గుర్తించి అభివృద్ధి పథంలో దూసుకుపోలనే నినాదంతో ఈ సంవత్సరం ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని నిర్వహిస్తుందని, యువతులలోని శక్తి సామర్థ్యాన్ని వేలికి తీసురావలంటే తొలుత వారి ఎదుగుదలకు అడ్డుగా నిలుస్తున్న సామాజిక అడ్డంకులను అధిగమించాలని చెప్పారు.

### హుదూద్ తుఫాన్‌కు దెబ్బతిన్న

# పరిశ్రమలకు నష్టపరిహారం ఇవ్వాలి

విశాఖపట్నం : భారీ హుదూద్ తుఫాన్ బీభత్సంతో విశాఖలోని భారీ, మధ్యతరగతి, చిన్న పరిశ్రమలతో సహా అన్నీ తీవ్రంగా దెబ్బ తిన్నాయి. ముఖ్యంగా విశాఖపట్నం జిల్లా తీవ్రంగా నష్టపోయింది. పెద్దసంఖ్యలో ఇళ్లు వివిధ స్థాయిల్లో నష్టానికి గురయ్యాయి. రైతుల పంటలు తుడిచిపెట్టుకుపోయాయి. గిరిజన ప్రాంతం, మత్స్యకారులకు తీవ్ర నష్టం వాటిల్లింది. నగరంలోని ప్రభుత్వరంగ సంస్థలు, ప్రైవేట్ భారీ, మధ్యచిన్నతరహా పరిశ్రమలు, వ్యాపార,వాణిజ్య సంస్థలు వేల కోట్లలో నష్టపోయాయి. విద్యుత్, రవాణా, సమాచార తదితర వాటికి జరిగిన నష్టం అందరికి తెలసిందే. ఈ నేపథ్యంలో పూర్తిస్థాయిలో ప్రజలను ఆదుకోకుండానే రాష్ట్ర ప్రభుత్వం "తుఫానును జయించాం" అనేపేర ఉత్సవాలు నిర్వహించుకున్నారు. పెద్దసంఖ్యలో సహాయక, పునర్ నిర్మాణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతో వున్న ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు. తుఫాన్ దెబ్బకు విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు 1000కోట్లు నష్టం వచ్చింది. దెబ్బతిన్న యంత్రాలు కాకుండా మరో రూ॥ 200కోట్లు కనీస నష్టాలు ఉంటాయి.

విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు గనులు కేటాయించకపోవడం వల్ల దేశంలోని ఇతర స్టీల్‌ప్లాంట్‌లకంటే 20శాతం ముడి సరుకులపై భారాలు మోస్తున్నాయి. ఈ తుఫాను వల్ల మరింత తీవ్ర ఇబ్బందుల్లో కూరుకుపోయింది. విశాఖస్టీల్‌ను ప్రైవేటీకరించడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకుంటున్నది. ఉత్పత్తి వేగంగా జరగడానికి తగిన చర్యలు చేపట్టలేకపోయారు. నష్టం వాటిల్లిన రూ.1000 కోట్లుకు ప్రభుత్వం పైసా కూడా నష్టపరిహారం కేటాయించలేదు.

హూదుద్ పెను తుఫాను నుంచి పరిశ్రమలను కాపాడడంలో రాష్ట్ర ప్రభుత్వం, పరిశ్రమల యాజమాన్యాలు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడంలో పూర్తి వైఫల్యం చెందాయి.



ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో బుధవారం సాయంత్రం జరిగిన సమావేశంలో త్వరలో జరగనున్న మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో అన్ని పార్టీల నుంచి పోటీ చేస్తామని కుమార్ రాజు పేర్కొన్నారు. ఈ సమావేశంలో శివసేన పార్టీ విశాఖ మహానగర అధ్యక్షుడు కుమార్ రాజు, రాష్ట్ర పరిశీలకులు దిలీప్ తమల్, వెంకటేష్, భాద్రాజు, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు అమరపిని శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి నరసింహం, రాష్ట్ర అధికార ప్రతినిధి మహేష్, జిల్లా అధ్యక్షుడు ఏడుకొండలు, కె. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ నాటికి 5 లక్షల ఇళ్లు నిర్మించాలి

అమరావతి: వచ్చే జూన్‌కల్లా రాష్ట్రవ్యాప్తంగా 5లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం ఆయన వివిధ శాఖాధిపతులు, ముఖ్య కార్యదర్శులు, కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా గృహనిర్మాణ శాఖ అధికారులు ఇప్పటివరకు 1.19లక్షల ఇళ్లు నిర్మించామని.. జనవరి నాటికి 2.5లక్షల నిర్మాణాలు పూర్తిచేస్తామని సీఎంకు చెప్పారు. దీనిపై స్పందించిన చంద్రబాబు ఇళ్ల నిర్మాణాలను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు.29వేల అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు లేవని అధికారులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలకు ఆదేశించారు.

# చిత్రభాను

## నాకు నేనే క్రిటిక్‌ని!



నా నిజజీవితానికి దగ్గరగా వుండే పాత్రని రాజుగారిగది-2లో పోషించాను. సినిమాలో నా పాత్ర చిత్రణ చాలా కొత్తగా సర్‌ప్రైజింగ్‌గా వుంటుంది. రాజుగారి గది విడుదలైన సమయంలో నేను నటించిన కొలంబస్ రిలీజైంది. ఆ సినిమాకు సీక్వెల్‌గా తెరకెక్కిన రాజుగారిగది-2 చిత్రంలో నటించే అవకాశం వస్తుందని ఊహించలేదు అని తెలిపింది సీరత్ కపూర్. విజయవంతమైన రాజుగారిగది సీక్వెల్‌లో నటించే అవకాశం వస్తుందని ఊహించలేదు. దర్శకుడు ఓంకార్ రన్ రాజా రన్ చిత్రంలో నన్ను చూసి ఈ సినిమాలోని పాత్రకు నేను అయితేనే బాగుంటుందని నన్ను ఎంపిక చేసుకున్నారు. ఆయన నమ్మకానికి మించి నా పాత్రకు న్యాయం చేయడానికి ప్రయత్నించాను. చాలా కొత్త పంథాలో నా పాత్ర చిత్రణ సాగుతుంది. కథ వినిపించినప్పుడే చాలా థ్రిల్‌కు గురయ్యాను. నాగార్జునతో కలిసి నటించాలనేది నా డ్రీమ్. అది ఈ సినిమాతో నెరవేరింది. సినిమా చిత్రీకరణ సమయంలో ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. సినిమా అనేది ప్రతి ఒక్కరి డ్రీమ్ ప్రాజెక్ట్. ఈ సినిమాకు పనిచేసిన ప్రతీ ఒక్కరూ డ్రీమ్ ప్రాజెక్ట్‌లాగే భావించి కష్టపడి పనిచేశారు. అది నన్నెంతగానో ఆకట్టుకుంది. ఆ విషయాన్ని దర్శకుడు ఓంకార్‌తో చెప్పాను కూడా. సినిమాలో ఒకరి పాత్ర ఎక్కువ, తక్కువ అని కాకుండా ప్రతీ పాత్రకు ప్రాధాన్యత వుండేలా దర్శకుడు ఓంకార్ కథను తీర్చిదిద్దారు. నా పాత్రను తెరపై చూసుకుని నేను ఎంతగా సంత ృప్తి చెందానో రేపు సినిమా చూసిన ప్రేక్షకులు కూడా అంతే అనుభూతికి లోనవుతారు. కొలంబస్ తరువాత నేను బాలీవుడ్ చిత్రాల్లో నటించాలనుకుంటున్నానని, అందుకే నేను తెలుగులో సినిమాలు చేయడం లేదని ప్రచారం జరిగింది. అందులో ఎలాంటి నిజం లేదు. నాకు నచ్చిన చిత్రాల్లో నటించడానికే ఎక్కువగా ఇష్టపడతాను. కెరీర్ పట్ల నాకు పూర్తి స్పష్టత వుంది. నాకు నచ్చి అది వర్కవుట్ అవుతుంది అనిపిస్తే అంగీకరిస్తాను. నా విషయంలో నాకు నేనే క్రిటిక్‌ని. అందుకే తెలుగులో కొలంబస్ తరువాత కొంత గ్యాప్ తీసుకున్నాను. టీమ్ వర్క్‌ని నమ్ముతాను. అది రాజుగారిగది-2 చిత్ర యూనిట్ అంతా చాలా శ్రమించారు. తొలి భాగం సక్సెస్ సాధించిన విధంగానే దానికి సీక్వెల్‌గా వస్తున్న తాజా చిత్రం సూపర్‌హిట్‌గా నిలుస్తుందనే నమ్మకముంది.

## మెరైన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డిఐజి



అచ్యుతాపురం: రాష్ట్ర కోస్టల్ సెక్యూరిటీ పోలీసు డిఐజి ఎ.సద్దార్ ఖాన్ బుదవారం మండలంలో గల పూడిమడక మెరైన్ స్టేషన్‌ను సందర్శించి స్టేషన్ సిబ్బందితో మాట్లాడారు. అనంతరం గ్రామంలో గల మత్స్యకారులతో సముద్రతీరంలో జెట్టీ నిర్మాణం గురించి మాట్లాడారు.

సముద్ర మార్గం గుండా తీవ్రవాదులు వచ్చే ప్రమాదముందన్నారు. మత్స్యకారులు సముద్రం లో వేటకు వెళ్ళేటప్పుడు అపరిచితులు ఎవరైనా కనబడితే వెంటనే మెరైన్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. ఆయన వెంట మెరైన్ సిఐ ఎన్.హెచ్.విజయ్ ఆనంద్, మెరైన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## శ్రీ కాశ్యప్ కళాశాలలో రక్తదాన శిబిరం



విశాఖపట్నం: రామాటాకీస్ దరి శ్రీ కాశ్యప్ డిగ్రీ కళాశాలలో నిర్వరామ సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రతి ఏడాది ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ కార్పొరేటర్, సాయి పూజిత ఫౌండేషన్ ఛైర్మన్ వాసుపల్లి రవికుమార్ అన్నారు. బుధవారం కళాశాల ప్రాంగణంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వాసుపల్లి రవికుమార్ ముఖ్య అతిధిగా హాజరయి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల్లో విద్యార్ధులకు విద్యతో పాటు ఇటువంటి కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా సామాజిక బాధ్యత అలవర్చుకోగలరని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ కశాలల్లో విద్యార్ధులకు నాణ్యత విద్యతో పాటు సమాజంలో వారికున్న బాధ్యతలు తెలియజెప్పడమే తమ ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రవిశంకర్, కె.వెంకటేష్, డా.శ్రీనువాసరావు తదితరులు పాల్గొన్నారు.

## చేతుల శుభ్రతపై ఒకరోజు శిక్షణా తరగతి



ఆలమూరు :- స్థానిక ఎమ్.ఆర్.సి. భవనంలో బుధవారం మండల పరిధి ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు చేతుల పరిశుభ్రత గురించి ఒకరోజు శిక్షణా తరగతి నిర్వహించారు. ఈ సందర్భంగా చేతుల అపరిశుభ్రత వలన చాలా వరకు వ్యాధులు వ్యాపించుచున్నాయని, దీనిపై పాఠశాలలోని విద్యార్ధులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని రీసోర్స్ పర్సన్‌లుగా టి.వెంకట్రావు, అద్దరి శ్రీనివాసరావులు వ్యవహరించగా మండల పరిధిలోని 50మంది ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## అమలు కాని హామీలతో రాష్ట్ర ప్రజలను తెదేపా నిలువునా ముంచింది




సింథియా : అమలు కాని హామీలిచ్చి రాష్ట్ర ప్రజలను తెలుగు దేశం ప్రభుత్వం నిలువునా ముంచిందని జీవీయంసీ 45వ వార్డు వైకాపా అధ్యక్షుడు గుండపు నాగేశ్వరరావు విమర్శిం చారు. బుధవారం సింథియాకాలనీలో ఇంటింటికి వైకాపా నవరత్నాల పథకాల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఋణమాఫీ, నిరుద్యోగబృతి, బడుగుబలహీన వర్గాల అభ్యున్నతి, లక్షలాది ఉద్యోగాలని, మాయమాటలను చెప్పి గద్దెనెక్కిన తెదేపా వాటిని అమలు చేయకుండా పాలన కొనసాగించడంపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని ద్వజమెత్తారు. రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్నది గోరంతని ప్రచారం మాత్రం కొండంతగా ఉందని విమర్శించారు. ప్రజలతరుపున పోరాటం చేస్తున్న వైకాపా నాయకుడు వైయస్‌జగన్‌ను తెదేపా విమర్శించడం దారుణమని అన్నారు. రానున్న కాలం వైకాపాదేనని, త్వరలోనే తెదేపాకు ప్రజలు బుద్ధి చెప్పేకాలం రానున్నదని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**26వ వార్డు అధ్యక్షుడు బుచ్చా రామురెడ్డి ఆధ్వర్యంలో దసరా మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి సుమారు 1000 మంది భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాలు దక్షిణ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అమ్మవారిని దర్శించుకున్నారు.. అనంతరం భక్తులకు స్వయంగా అన్నప్రసాద వితరణ గావించారు.**

## నమోదు చేసుకున్నఅగ్రిగోల్డ్ బాధితుల పరిశీలన



సింథియా: గతంలో నమోదు చేసుకున్న పారిశ్రామిక ప్రాంతానికి చెందిన అగ్రిగోల్డ్ బాధితుల పరిశీలన కార్యక్రమాన్ని గురువారం గుడివాడ అప్పన్న కళ్యాణమండపం వద్ద నిర్వహించడబడునని మల్కాపురం పోలీస్‌స్టేషన్ హౌస్‌ఆఫీసర్ ఇ.కేశవరావు తెలిపారు. బుధవారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మిడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో అగ్రిగోల్డ్ వలన నష్టపోయిన బాధితులు సుమారు 2911మంది నమోదు చేసుకున్నారని వారిని పరిశీలించేందుకు గుడివాడ అప్పన్న కళ్యాన మండపంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసామని తెలిపారు. ఉదయం 9గం.నుండి సాయంత్రం 4గం. వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని దీనిని అగ్రి గోల్డ్ బాధితులు వినియోగించుకోవాలని తెలిపారు.

మరిన్ని వివరాలకు సి.ఐ. సెల్ నెం. 9440796023ని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిడియా ప్రతినిధులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇంటింటికీ తెలుగుదేశం



అనంతగిరిః మండలంలో గల తెలుగు దేశం పార్టీ సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు అంటిపర్తి బుచ్చిబాబు ఆధ్వర్యంలో బుధవారం జరిగినది. ఈకార్యక్రమంలో బుచ్చిబాబు మాట్లాడు తూ వృద్దాప్య పెన్షన్లు కు దరఖాస్తు చేసుకున్న వారికి నిజానికి వయస్సు ఎక్కువగా వున్నా ఆధారాలు కార్డు లో తక్కువ వుండడంవలన వారికి అవకాశం లేకుండా వుందని ఇకనుంచి పెన్షను దారులకు ఎమ్పిడీఓ వయస్సు ధృవీకరణ పత్రం జారీ చేస్తారని తెలిపారు

14.10.2017వ తారీఖున పినకోటలో ఇంటింటకీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమము జరుగునని అరకు శాసనసభ్యులు కిడారి సర్వేశ్వర్రావు హాజరవుతారని తెలిపారు. పాడేరు ఐటీడీఏ వారు కోణాపురం గ్రామస్తులకు సిల్వర్ మొక్కలు ఇచ్చారని అవి రైతుల కు చేరకుండానె చనిపోయాయని దీనిపై అధికారులు విచారణ జరిపి భాద్యులయిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని సమావేశంలో తీర్మానించడమైనది. ఈ సమావేశంలో తడబరిక ఆనంద్. శిరగం రామునాయుడు, సోమునాయుడు. జోగులు పాల్గొన్నారు

## బకాయిల కోసం బీసీసీఐతో
# యువరాజ్ పోరాటం



న్యూఢిల్లీ : టీమిండియాలో స్థానం కోసం ఎదురు చూస్తోన్న సీనియర్ క్రికెటర్ యువరాజ్ సింగ్ బీసీసీఐతో సమరానికి సిద్ధపడుతున్నాడు. అయితే ఇది భారత క్రికెట్ జట్టులో చోటు కోసం కాదు. రూ.3 కోట్ల విలువైన ఐపీఎల్ బకాయిలు రాబట్టుకోవడం కోసం యువీ క్రికెట్ బోర్డును పదే పదే కోరినప్పటికీ ఫలితం లేదు. 2011 ప్రపంచకప్ విజయంలో కీలక పాత్ర పోషించిన యువీ.. విండీస్‌తో టూర్ తర్వాత జట్టులో స్థానం కోల్పోయాడు. యో-యో టెస్టులో విఫలం కావడంతో జూలై తర్వాత భారత్ తరపున ఆడే అవకాశాన్ని కోల్పోయాడు.

గత ఏడాది భారత్ తరపున ఐసీసీ వరల్డ్ కప్ ఆడిన యువీ గాయపడ్డాడు. దీంతో ఆ సీజన్లో సన్‌రైజర్స్ తరపున తొలి ఏడు మ్యాచ్‌ల్లో బరిలో దిగే అవకాశాన్ని కోల్పోయాడు. బీసీసీఐ పాలసీ ప్రకారం ఐపీఎల్‌లో ఆడుతున్న భారత ఆటగాళ్ల కాంట్రాక్టులను బోర్డు బీమా చేసింది. ఫ్రాంఛైజీ తరపున ఏ ఆటగాడైనా ఆడలేకపోయినా, టీమిండియా తరపున ఆడుతూ గాయపడి మ్యాచ్‌లకు దూరమైనా.. ఆటగాడికి వాటిల్లే నష్టాన్ని బీసీసీఐ భరిస్తుంది.

తనకు రావాల్సిన బకాయిలు చెల్లించాలని కోరుతూ యువీ గత ఏడాదిన్నరగా పోరాడుతున్నాడు. అనేకసార్లు బీసీసీఐ అధికారులకు లేఖలు రాశాడు కానీ ఫలితం లేదు. యువీ వాళ్లమ్మ ఫోన్లు చేసినా ఉపయోగం లేకపోయింది. కానీ ఐదు మ్యాచ్‌లకు దూరమైన నెహ్రాకు మాత్రం బీసీసీఐ బకాయిలు చెల్లించింది. యువరాజ్ విషయంలో మాత్రం నోరు మెదపడం లేదు. యువీ ఇన్స్యూరెన్స్ పత్రాలు సరైన క్రమంలో లేవు, అందుకే ఇబ్బంది తలెత్తిందని బీసీసీఐ అధికారులు చెబుతున్నారు.

## లాభాల నుంచి నష్టాల్లోకి..


ముంబై : దూకుడుగా ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్లు, చివరికి నిరాశపడ్డాయి. ఉన్నట్టుండి ట్రేడర్లు అమ్మకాల బాట పట్టడంతో లాభాల నుంచి నష్టాల్లోకి మరలాయి.

సెన్సెక్స్ 90.42 పాయింట్ల నష్టంలో 31,833 వద్ద ముగిసింది.

నిఫ్టీ కూడా 44.65 పాయింట్ల నష్టంలో 10వేల మార్కు కిందకి పడిపోయి 9,972 వద్ద క్లోజైంది.

సెన్సెక్స్, నిఫ్టీలు రెండూ కూడా ఉదయం సెషన్‌లో మంచి లాభాలను ఆర్జించిన సంగతి తెలిసిందే.

## నేడు భూమికి సమీపంగా
# ఉల్కా ప్రయాణం



న్యూఢిల్లీ : భూమికి సమీపంగా ఓ చిన్న ఉల్క గురువారం ప్రయాణించనుందని, ప్రపంచంలోని వివిధ కేంద్రాల ద్వారా దీని ప్రభావాన్ని అంచనా వేస్తామని పరిశోధకులు తెలిపారు. భూమికి 42 వేల కిలోమీటర్ల దూరంలో ఇది ప్రయాణిస్తుందని, దీని వల్ల ఎలాంటి ప్రమాదం ఉండబోదని తెలియజేశారు. 2012 టీసీ4గా నామకరణం చేసిన ఈ ఉల్క పరిమాణం 15 నుంచి 30 మీటర్లు ఉంటుందని పేర్కొన్నారు. అంటార్కిటికా ఖండానికి సమీపంగా అక్టోబరు 12న ఉదయం 11: 12 గంటల ప్రాంతంలో ఈ ఉల్క ప్రయాణించనుందని వివరించారు. ఏమైనప్పటికీ, పెరుగుతోన్న భౌగోళిక పరిశీలనా సామర్థ్యాన్ని పరీక్షించడానికి, వాటికి సంబంధించి వివిధ దృశ్యాలను సమన్వయం చేయడానికి ఇది సరైన అవకాశమని పరిశోధకులు వ్యాఖ్యానించారు.

2012లో హవాయిలోని ర్యాపిడ్ రెస్పాన్స్ సిస్టమ్, పనోరమిక్ సర్వే టెలిస్కోప్ సాయంతో ఈ ఉల్క ఉనికి గుర్తించారు. ఇది 2017లో భూమికి సమీపంగా వచ్చే అవకాశం ఉందని అప్పట్లో అంచనా వేశారు. యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ, యూరోపియన్ సదరన్ అబ్జర్వేటరీలు ఈ ఏడాది జులైలో మరోసారి దీన్ని గుర్తించాయి. ఇది భూమికి సమీపంగా వస్తున్నట్లు అంచనా వేశారు. అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా ప్లానెట్రీ డిఫెన్స్ కో-ఆర్డినేషన్ ఆఫీస్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ స్వచ్ఛంద ప్రాజెక్టు ప్రపంచంపై ఉల్కలప్రభావం- ముందస్తు హెచ్చరిక వ్యవస్థగా మారింది. దీని సహకారంతో ప్రపంచంలోని వివిధ ప్రదేశాల్లో ఉల్కల ప్రభావాన్ని అధ్యయనం చేసి, గుర్తిస్తున్నామని ఈ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ మైఖేల్ కెల్లీ వెల్లడించారు. మరో వందేళ్ల దాకా భూమిపై ఉల్కల ప్రభావం ఉండదని ఆయన స్పష్టం చేశారు.

## సాయిగణపతిలో 'హోబెల్ బెల్లోస్' ప్రాంగణ నియామకాలు



విశాఖపట్నం: ప్రముఖ సాంకేతిక విద్యాసంస్థ సాయి గణపతి ఇంజనీరింగ్ కళాశాలలో విశాఖకు చెందిన ప్రముఖ నిర్మాణ రంగ సంస్థ 'హోబెల్ బెల్లోస్ కంపెనీ' బుధవారం ప్రాంగణ నియామకాలు చేపట్టింది. మెకానికల్ విభాగంలో మెటాల్లిక్ బెల్లోస్ ఉపయోగించిన ఇంజన్లు మరియు సిలిండర్ల నుంచి పైప్ లోనికి గ్యాస్‌ను సేకరించే 'ఎక్స్‌హాస్ట్ మానీఫోల్డ్'లకు సంబంధించిన ఈ కంపెనీలో 'ట్రైనీ ఇంజనీర్లు' ఉద్యోగాల కొరకు నిర్వహించగా సుమారు 80మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరయ్యారు. గ్రూప్ డిస్కషన్, టెక్నికల్ ఇంటర్వ్యూ మరియు పర్సనల్ ఇంటర్వ్యూలలో విద్యార్థులను పరీక్షించగా 15మంది విద్యార్థులు ఎంపికయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.మురళీకృష్ణ తెలియజేశారు. ఫైనల్ ఇయర్‌లో ఉండగానే కోర్‌కు సంబంధించిన ఇటువంటి కంపెనీలకు ఎంపికవడం వారి కెరీర్‌కు ఎంతో ఉపకరిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులు కంపెనీలో ఉత్తమ ప్రతిభ కనబరచి వారి తరువాత బ్యాచ్ విద్యార్థులకు మార్గదర్శనంగా ఉండాలని కళాశాల కరస్పాండెంట్ ఎస్.వేణుగోపాల్ తెలియజేశారు. హోబెల్ బెల్లోస్ కంపెనీ క్వాలిటీ హెడ్ శ్రీధర్, హెచ్‌ఆర్ నిపుణులు సాయి, శాంతి ఇంటర్వ్యూలను నిర్వకహించారు. ఎంపికైన వారిని కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ విభాగాధిపతి అప్పలరాజు, స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ అధికారి పి. జానీఖాన్, ప్లేస్‌మెంట్ ఇన్‌ఛార్జి రమేష్‌నాయుడు, ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు.

## రాష్ట్ర డిజిపి దృష్టికి పోలీసు ఉద్యోగుల సమస్యలు



విజయనగరం: స్థానిక జిల్లాలో పర్యటించిన రాష్ట్ర డిజిపి నండూరి సాంబశివరావును జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు, సభ్యులు పోలీసు శిక్షణ కళాశాలలో మర్యాద పూర్వకంగా కలిసారు. పోలీసు శిక్షణ కళాశాలను రాష్ట్ర డిజిపి సందర్శించిన సమయంలో రాష్ట్ర డిజిపిని పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు ఎం.వి.ఆర్.సింహాచలం (రామా) ఇతర సభ్యులు కలిసి, పుష్పగుచ్ఛంను అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాల్సిందిగా కోరుతూ రాష్ట్ర డిజిపికి వినతి పత్రాన్ని అందించారు. నివాస యోగ్యంగా లేని పోలీసు క్వార్టర్సును రద్దు చేసి, వాటి స్థానంలో ఇంటి అద్దె అలవెన్సును మంజూరు చేయాల్సిందిగాను, కొన్ని సంవత్సరాలుగా పెండింగులో ఉన్న కన్వేయన్స్ అనవెన్సును మంజూరు చేయాల్సిందిగాను, 25 సం॥లు సర్వీసు పూర్తయినప్పటికి ఉద్యోగోన్నతి లేకుండా నైరాశ్యంలో ఉన్న పోలీసు కానిస్టేబుళ్ళుకు ఉద్యోగోన్నతులు కల్పించాలని, శిథిలావస్థలో ఉన్న జిల్లా పోలీసు కార్యాలయంను నూతనంగా నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ సమస్యలను విన్న రాష్ట్ర డిజిపి వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## విద్యుత్ ఉద్యోగుల ఇంటర్ సర్కిల్ కేరమ్స్ పోటీలు ప్రారంభం



విశాఖపట్నం: ఏపీఈపీడీసీఎల్ విశాఖపట్నం సర్కిల్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్ ఇంటర్ సర్కిల్ క్యారమ్స్ టోర్నమెంట్ 2017-2018 ఏపీఈపీడీసీఎల్ ఏటీసీ బిల్డింగ్‌లో బుధవారం ఉదయం ప్రారంభించారు. 11వ తేదీ నుండి 3 రోజుల పాటు జరిగే ఈ పోటీలలో రాష్ట్రం నలుమూలల నుండి ఏపీ ట్రాన్స్‌కో, ఏపీ జెన్‌కో, ఏపీయస్‌పీడీసీఎల్ & ఏపీఈపీడీసీఎల్‌ల నుండి 20 టీమ్‌లు పాల్గొంటున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా పివివి సత్యనారాయణ, సిజిఎం - ఓ & సియస్ నాగేశ్వరరావు, సిజిఎం - హెచ్‌ఆర్‌డి ఓ సింహాద్రి, సిజిఎం - పి & ఎంఎం డి. ధర్మారావు, సిజిఆర్‌ఎఫ్ చైర్ పర్సన్, టివి సూర్యప్రకాష్, సూపరింటెండింగ్ ఇంజనీర్ విశాఖపట్నం సర్కిల్, టివిఎస్‌ఎన్ మూర్తి, డిఈ - కన్‌స్ట్రక్షన్ టిడి. కుమార వడివేలు, స్పోర్ట్స్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారని విశాఖ జిల్లా స్పోర్ట్స్ కౌన్సిల్ ఆఫీస్ సెక్రటరీ బివివి నాగేశ్వరరావు తెలిపారు.

# పంచకుల అల్లర్లకు కారణం నేనే

### - అల్లర్లకు ముందుగా గైడ్‌మ్యాప్‌లు- సహకరించిన డేరా శాఖలు
### - విచారణలో ఒప్పుకున్న హనీప్రీత్ సింగ్



చండీగఢ్: హరియాణాలోని పంచకులలో జరిగిన అల్లర్ల కు తానే కారణం అని డేరా అధినేత గుర్మీత్ సింగ్ దత్త పుత్రికహనీప్రీత్ సింగ్ విచారణలో ఒప్పుకొంది. అల్లర్లకు గైడ్ మ్యాప్‌లు తయారుచేశానని ఇందుకు డేరా శాఖలు కూడా సహకరించాయని పేర్కొంది.

గతంలో హనీప్రీత్ ఇచ్చిన ఇంటర్వ్యూలో పంచకులలో అల్లర్లకు తనకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొంది. హనీప్రీత్ అరెస్ట్ చేసిన హరియాణా పోలీసులు ప్రత్యేక దర్యాప్తు బృందం ద్వారా విచారణ చేపట్టారు. తొలుత విచారణ సమయంలో హనీప్రీత్ పంచకుల గురించి నోరువిప్పలేదు.

అయితే ఇప్పటికే పోలీసుల కస్టడీలో ఉన్న డేరా అనుచరులు పంచకుల అల్లర్లలో ప్రధాన సూత్రధారి హనీప్రీతేనని విచారణలో వ్యక్తం చేశారు. ఇక చేసేదేంలేక హనీప్రీత్ కూడా ఈ విషయాన్ని ఒప్పుకుంది. అంతేకాదు ఈ అల్లర్ల కోసం ఆమె ఏకంగా రూ.1.25 కోట్లు ఖర్చుచేసినట్లు పోలీసులు వెల్లడించారు. హనీప్రీత్ ఇచ్చిన సమాచారాన్ని ల్యాప్‌టాప్‌లో భద్రపరిచినట్లు పోలీసులు పేర్కొన్నారు. గుర్మీత్‌కు శిక్షపడిన తర్వాత భారీ మొత్తంలో నగదును తరలించారని వాటి వివరాలు కూడా హనీప్రీత్ ల్యాప్‌ట్యాప్‌లో ఉండే అవకాశం ఉందని తెలిపారు.

ఇద్దరు సాధ్వీలపై అత్యాచారం కేసులో గుర్మీత్‌కు 20 ఏళ్ల కారాగార శిక్ష పడిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత పంచకులలో అల్లర్లు చోటుచేసుకుని 30 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ కేసులో గత వారం హనీప్రీత్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. హనీప్రీత్‌కు న్యాయస్థానం 13 వరకు రిమాండ్‌ను పొడిగించింది.


## సాంకేతికతలో మార్పులపై అవగాహన కల్పించుకోండి



విశాఖపట్నం : నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌టిపిసి) ఆధ్వర్యంలో ఏపీఈపీడీసీఎల్ ఇంజనీర్ అధికారులకు బుధవారం విశాఖపట్నంలో హెచ్‌టీ & ఎల్‌టీ స్విచ్‌గేర్, స్కాడా విషయాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏపీఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి.రమేష్ ప్రసాద్, సిజిఎం కెఎస్‌ఎన్ మూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా సింహాద్రి ఎన్‌టిపిసి ఎజిఎం, కె.వి. రావు హెచ్‌టి ఎల్‌టి స్విచ్‌గేర్, స్కాడాల పని తీరును మెరుగుపరిచే వివిధ పద్ధతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనికేషన్, ప్రజంటేషన్ స్కిల్స్ గురించి రంజనా మిట్టల్ (ఏజిఎం, పిఎంఐ, నోయిడా) వివరించారు. ఏపీఈపీడీసీఎల్ అధికారులు మాట్లాడుతూ ఇటువంటి అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం ద్వారా సాంకేతిక పరిజ్ఞానంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం వాటిని అన్వయించుకోవడం ద్వారా వినియోగదారులకు నిరంతరాయమైన మెరుగైన విద్యుత్ అందించేందుకు సహకరిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ఆపరేషన్స్ ఎన్‌టిపిసి బోలానాథ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏపీఈపీడీసీఎల్ బి. రమేష్ ప్రసాద్, సిజిఎం కమర్షియల్ కెఎస్‌ఎన్ మూర్తి, సిజిఎం హెచ్‌ఆర్‌డి పి. నాగేశ్వరరావు, సూపరింటెండింగ్ ఇంజనీర్ విశాఖపట్నం సర్సిల్ టి.వి. సూర్య ప్రకాష్ మొదలగు వారు ప్రసంగించారు. ఎజిఎం ఎన్‌టిపిసి ఆర్. వెంకటేష్, ఏడీఈ, ఏపీఈపీడీసీఎల్ సంధాన కర్తగా టి. వెంకటేశ్వరరావులు వ్యవహరిచారు

## దేశాన్ని రక్షిస్తున్న సైనికులకు వెన్నెముకలైన రైతుల క్షేమానికే యాగం

### విశాఖ శ్రీ శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి



విశాఖపట్నం: దేశాన్ని పరదేశీయుల పాలన నుండి రక్షించేందుకు నరరూప రాక్షసులైన ముష్కరులు ఉగ్రమూకల నుండి భారత దేశాన్ని రక్షించేందుకు అనునిత్యం తిండితిప్పలు, నిద్ర మాని రక్షక కవచంలా పనిచేస్తున్న దేశ సరిహద్దులలోని రక్షక భటుల క్షేమార్థం, అలాగే దేశానికి వెన్నెముకలా నిలిచిన రైతన్న బాధలు తీరి పట్టెడన్నం తినలేకపోవడాన్ని విచారిస్తూ అటువంటి రైతుల కడగండ్లు తీర్చడం కోసం షణ్మత స్థాపనాచార్య జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి శ్రీ శారదా పీఠంలో అతిరుద్ర, లక్ష చండీయాగం నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మహా కార్యక్రమాన్ని ఉత్తర పీఠాధిపతి బాలస్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 12వ తేదీ నుండి 16వ తేదీ వరకు ఈ యాగాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉదయం ముందుగా గోపూజతో ప్రారంభించి గణపతి పూజ, దీక్షాధారణ, రుత్విగరణ, అగ్నిమథనం జరిగింది. ఈ కార్యక్రమాలు గత తొమ్మిది సంవత్సరాలుగా రాజ్యసభ సభ్యులు డాక్టర్ టి. సుబ్బరామిరెడ్డి సౌజన్యంతో విశ్వశాంతిని కోరి లోక కల్యాణార్థమై వీటిని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ బృహత్కార్యక్రమానికి దేశంలో వివిధ ప్రాంతాల నుండి నిష్ణాతులైన రుత్విక్కులు, వేదపండితులు పీఠప్రాంగణానికి విచ్చేసి శుభసంకల్పంతో యాగాన్ని నిర్వహిస్తున్నారని స్వామీజీ పేర్కొన్నారు.






VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com